మా కలం.. మీ గళం..

RNI : APTEL/ 2017/74310

# మన గళం

దిన పత్రిక

పబ్లిషర్స్ : ఆంధ్రప్రదేశ్, తెలంగాణ ఎడిటర్ : నంద కిషోర్ సంపుటి : 08 సంచిక : 22 శుక్రవారం 20 - 06 - 2025 పేజీలు: 8 వెల: 4

## ఈ నెల 23న కూటమి ప్రభుత్వ తొలి వార్షికోత్సవ సభ



4లో..

# టోనీ బ్లెయిర్‌తో లోకేష్ భేటీ

- ఉన్నత విద్యలో సంస్కరణలు, సాంకేతిక మద్దతుపై సమీక్ష
- యువతకు ఉపాధి వంటి అంశాల్లో టిబిఐ సాంకేతిక మద్దతుపై చర్చ



మన గళం, న్యూఢిల్లీ : బ్రిటన్ మాజీ ప్రధాని, టోనీ బ్లెయిర్ ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ ఛేంజ్(టిబిఐ) వ్యవస్థాపకుడు టోనీ బ్లెయిర్ తో రాష్ట్ర విద్య, ఐటీ, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ న్యూఢిల్లీలో భేటీ అయ్యారు. న్యూడిల్లీలోని తాజ్ ప్యాలెస్‌లో టోనీ బ్లెయిర్‌ను మంత్రి లోకేష్ కలుసుకుని పలు అంశాలపై చర్చించారు. గతేడాది జులై నెలలో బ్రిటన్ మాజీ ప్రధాని టోనీ బ్లెయిర్ ను రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ ముంబాయిలో కలిశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ కార్యకలాపాలు, విద్యావ్యవస్థలో ఎఐ టూల్స్ ను ఉపయోగించడానికి తమ సంస్థ అయిన టోనీ బ్లెయిర్ ఇనిస్టిట్యూట్ ఫర్ గ్లోబల్ చేంజ్(టిబిఐ) ద్వారా సహకరించేందుకు టోనీ బ్లెయిర్ అంగీకరించారు. ఆ మేరకు విద్యారంగంలో అధునాతన సాంకేతికతను అమలుచేయడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలను మెరుగుపర్చడానికి ఏపి విద్యాశాఖ, టోనీబ్లెయిర్ ఇనిస్టిట్యూట్ 2లో..

### భారత్ లక్ష్యంగా హింసకు కెనడాను

# వాడుకుంటున్న ఖలిస్థానీలు

- తొలిసారిగా ఖలిస్థానీలను 'తీవ్రవాదులు'గా పేర్కొన్న కెనడా
- సీఎస్ఐఎస్ వార్షిక నివేదికలో సంచలన విషయాలు వెల్లడి




మన గళం, ఇంటర్నెట్ డెస్క్: ఖలిస్థానీ తీవ్రవాదులు తమ కార్యకలాపాలకు కెనడాను స్థావరంగా మార్చుకున్నారన్న భారత్ ఆందోళనలకు బలం చేకూరుస్తూ, కెనడా అగ్రశ్రేణి నిఘా సంస్థ సంచలన విషయా లు వెల్లడించింది. కెనడియన్ సెక్యూరిటీ ఇంటెలిజెన్స్ సర్వీస్ (సీఎస్ఐఎస్) తన తాజా వార్షిక నివేదికలో, ఖలిస్థానీ తీవ్రవాదులు కెనడా గడ్డపై నుంచి భారత్‌ను లక్ష్యంగా చేసుకుని హింసను ప్రోత్సహించడం, నిధులు సేకరించడం, దాడులకు ప్రణాళికలు రచించడం వంటి కార్యకలాపాలు కొనసాగిస్తున్నారని తొలిసారి అధికారి కంగా బహి ర్గతం చేసింది. "ఖలిస్థానీ తీవ్రవాదులు ప్రధానంగా 2లో..




### భారత్‌కు సాయం చేస్తున్న

# ముస్లిం దేశం..!

మన గళం, న్యూఢిల్లీ : ఇరాన్, ఇజ్రాయెల్ మధ్య వారం రోజుల నుంచి దాడులు జరుగుతున్నాయి. ఈ దేశాల మధ్య వివాదం ముదురుతుందే కానీ, తగ్గడం లేదు. ఆ దేశాల్లో ఉండే వారు ప్రమాదంలో ఉన్నారు. ఈ రెండు దేశాలలో కూడా పెద్ద 2 లో..



- నేరస్థులతో రాజకీయాలు చేయాల్సిన పరిస్థితి వచ్చింది
- హింసను ప్రోత్సహించి పోలీసులపై నిందలు మోపుతారా అని ఫైర్
- ఎవరినీ టార్గెట్ చేయడం లేదు.. చట్టం తన పని తాను చేసుకుపోతుంది
- ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు




### రౌడీలకు విగ్రహాలు

# పెడతారా..

మన గళం, అమరావతి : మాజీ సీఎం, వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి సత్తెనపల్లి పర్యటన సందర్భంగా అల్లర్లు చోటు చేసుకున్నాయి. ఈ ఘటనపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించారు. గురువారం ఏపీ సచివాలయంలో సీఎం చంద్రబాబు మీడియాతో మాట్లాడారు. ఓ వైపు యోగా జరుగుతుంటే.. మరోవైపు వైసీపీ శ్రేణులు రఫ్ఫా రఫ్ఫా అంటున్నారని మండిపడ్డారు. చంపండి.. నరకండి.. అని ఎవరైనా అంటారా అని ప్రశ్నించారు. గంజాయి, బెట్టింగ్ బ్యాచ్‌లు, రౌడీలకు విగ్రహాలు పెడతారా అని నిలదీశారు సీఎం చంద్రబాబు. ఇరుకు వీధుల్లో మీటింగ్‌లు పెట్టి ప్రజలను ఇబ్బంది పెడతారా అని సీఎం చంద్రబాబు అడిగారు. హింసను ప్రోత్సహించి పోలీసులపై నిందలు మోపుతారా అని ఫైర్ అయ్యారు. ఏపీలో ఎప్పుడైనా ఇలాంటి పోకడలు చూశారా అని ప్రశ్నించారు. నేరస్థులతో రాజకీయాలు చేయాల్సిన పరిస్థితి వచ్చిందని అన్నారు. తాము ఎవరినీ టార్గెట్ చేయడం లేదు.. చట్టం తన పని తాను చేసుకుపోతుందని స్పష్టం చేశారు. రౌడీయిజం చేసేవారిని, చట్టాన్ని ఉల్లంఘించేవారిని వదిలేయాలా అని నిలదీశారు. ఒక్కసారి ఉన్మాదులుగా మారితే వారిని మార్చగలమా అన్నారు. భవిష్యత్‌ను తీర్చిదిద్దే 2 లో..

### విశాఖలో చేపల

# వేటపై ఆంక్షలు



మన గళం, విశాఖపట్నం : విశాఖపట్నం సముద్ర తీరంలో చేపల వేటపై ప్రభుత్వం ఆంక్షలు విధించింది. జూన్ 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవం. విశాఖపట్నం వేదికగా ఈ కార్యక్రమం భారీ ఎత్తున రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తుంది. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా హాజరు కానున్నారు. ఈ నేపథ్యంలో విశాఖపట్నం 2లో..



### జగన్ రౌడీలను

# ఏకం చేస్తున్నారు

మన గళం, అమరావతి : ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్.. వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డిపై తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. రాష్ట్రంలో రాడీలను ఏకంచేసి ప్రజల్ని భయపెట్టి పబ్బం 2లో..



### ఏపీ లాసెట్ ఫలితాలు

# విడుదల

మన గళం, అమరావతి : ఆంధ్రప్రదేశ్‌లో న్యాయ విద్య కోర్సుల్లో ప్రవేశాల కోసం నిర్వహించిన ఏపీ లాసెట్-2025, ఏపీ పీజీఎల్‌సెట్-2025 ఫలితాలు గురువారం విడుదలయ్యాయి. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఈ ఫలితాలను అధికారికంగా ప్రకటించారు. ఈ ఏడాది లాసెట్ పరీక్షల్లో మొత్తం 95 శాతం ఉత్తీర్ణత నమోదైనట్లు మంత్రి నారా లోకేశ్ తన 'ఎక్స్' ఖాతా ద్వారా వెల్లడించారు. ఈ పరీక్షలకు మొత్తం 27,253 మంది 2లో..

### షర్మిల ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలపై

# స్పందించిన జగన్



2లో..

మన గళం, అమరావతి : తెలంగాణలో తీవ్ర ప్రకంపనలు సృష్టిస్తున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌లోనూ రాజకీయ వేడిని రాజేస్తోంది. ఏపీ కాంగ్రెస్ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల చేసిన ఆరోపణలు ఈ వివాదాన్ని మరింత తీవ్రతరం చేశాయి. తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ జరిగిందన్నది వాస్తవమేనని, ఆ సమాచారాన్ని కేసీఆర్, జగన్ పంచుకున్నారని షర్మిల ఆరోపించారు. తన ఫోన్‌తో పాటు, తన భర్త ఫోన్‌ను కూడా ట్యాప్ చేశారని ఆమె సంచలన

# భారత్ లక్ష్యంగా హింసకు కెనడాను వాడుకుంటున్న ఖలిస్థానీలు

భారత్‌ను లక్ష్యంగా చేసుకుని హింసను ప్రోత్సహించడానికి, నిధులు సేకరించడానికి లేదా ప్రణాళికలు రచించడానికి కెనడాను స్థావరంగా ఉపయోగించుకుంటున్నారు" అని సదరు నివేదిక స్పష్టంగా పేర్కొంది. ఈ ప్రకటన కెనడాలో విదేశీ జోక్యం, తీవ్రవాద కార్యకలాపాలపై ఆందోళనలను తీవ్రతరం చేసింది. ముఖ్యంగా భారత్‌తో సున్నితమైన దౌత్య సంబంధాల నేపథ్యంలో ఈ పరిణామం ప్రాధాన్యతను సంతరించుకుంది. కెనడా గడ్డపై నుంచి ఖలిస్థానీ తీవ్రవాదులు కార్యకలాపాలు సాగిస్తున్నారని భారత్ చాలా ఏళ్లుగా ఆందోళన వ్యక్తం చేస్తున్నప్పటికీ, కెనడా ప్రభుత్వం ఈ విషయాన్ని పెద్దగా పట్టించుకోలేదన్న విమర్శలున్నాయి. అయితే, ఇప్పుడు కెనడా సొంత నిఘా సంస్థే ఈ విషయాన్ని ధ్రువీకరించడంతో, భారత వ్యతిరేక శక్తులకు కెనడా సురక్షిత స్థావరంగా మారిందన్న న్యూఢిల్లీ వాదనలకు బలం చేకూరినట్లయింది. మరింత ఆశ్చర్యకరమైన విషయం ఏమిటంటే, ఖలిస్థానీలకు సంబంధించి కెనడా అధికారికంగా 'తీవ్రవాదం' అనే పదాన్ని ఉపయోగించడం ఇదే మొదటిసారి. 1980ల మధ్యకాలం నుంచి కెనడాలో రాజకీయ ప్రేరేపిత హింసాత్మక తీవ్రవాదం (పీఎంవీఈ) ఖలిస్థానీ తీవ్రవాదుల (సీబీకేఈలు) ద్వారా వ్యక్తమవుతోందని నివేదిక తెలిపింది. ప్రధానంగా భారతదేశంలోని పంజాబ్‌లో ఖలిస్థాన్ అనే స్వతంత్ర దేశాన్ని ఏర్పాటు చేయడానికి వీరు హింసాత్మక మార్గాలను ఉపయోగించడానికి, మద్దతు ఇవ్వడానికి ప్రయత్నిస్తున్నారు.

# భారత్‌కు సాయం చేస్తున్న ముస్లిం దేశం..!



మొదటి పేజీ తరువాయి సంఖ్యలో భారతీయులు నివసిస్తున్నారు. దీంతో.. వారిని రక్షించేందుకు భారత ప్రభుత్వం ఆపరేషన్ సింధును ప్రారంభించింది. ప్రభుత్వం అర్మేనియా దేశం ద్వారా ఇరాన్‌లో చిక్కుకున్న భారతీయులను తిరిగి తీసుకువస్తోంది. అదే సమయంలో ముస్లిం దేశం ఈజిప్ట్ ఇజ్రాయెల్ నుండి భారతీయుల తిరిగి రావడానికి భారత్‌కు సహాయ హస్తం అందించింది. ఇజ్రాయెల్ నుండి ప్రజలను తరలించడంలో భారతదేశానికి సహాయం చేస్తామని ప్రకటించింది. భారతదేశంలోని ఈజిప్ట రాయబారి కమెల్ గలాల్ మాట్లాడుతూ.. ఇజ్రాయెల్ నుండి ప్రజలను తరలించడానికి తమ దేశం భారతదేశానికి సహాయం చేస్తుందని అన్నారు. ఇజ్రాయెల్-ఈజిప్ట భూ సరిహద్దు భారతీయులను తిరిగి తీసుకురావడానికి ఒక ఎంపిక. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్తాన్‌కు మద్దతు ఈజిప్ట ఇప్పుడు భారత్‌కు సాయం చేస్తుండటంతో మరోసారి ఈ రెండు దేశాల మధ్య స్నేహం బంధం బలపడింది. ఇజ్రాయెల్ నుండి వెళ్లిపోవాలి అనుకునే భారతీయ పౌరులు భూ సరిహద్దును దాటే అవకాశాన్ని పొందవచ్చని టెల్ అవీవ్‌లోని భారత రాయబార కార్యాలయం తెలిపింది. ఈ ఎంపికను ఎంచుకునే భారతీయులు ఈజిప్ట్, జోర్డాన్‌లకు సమయాన్ని నిర్ధారించి వీసాలు పొందవలసి ఉంటుందని రాయబార కార్యాలయం తెలిపింది. 32,000 కంటే ఎక్కువ మంది భారతీయులు ఇజ్రాయెల్‌లో నివసిస్తున్నారు.

# టోనీ బ్లెయిర్‌తో లోకేష్ భేటీ

మొదటి పేజీ తరువాయి ఫర్ గ్లోబల్ చేంజ్ (టిబిఐ) మధ్య 2024 డిసెంబర్‌లో ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందంలో భాగంగా టిబిఐ విజయవాడలో తమ ఎంబెడెడ్ బృందాన్ని మోహరించి రెండు ప్రధాన అంశాలపై దృష్టి సారించి అభివృద్ధి చేస్తోంది. అందులో ఒకటి.. ఆంధ్రప్రదేశ్ ఉన్నత విద్యలో సంస్కరణలు, రెండు.. గ్లోబల్ ఇనిస్టిట్యూట్ ఫర్ గుడ్ గవర్నెన్స్ స్థాపన. ఏపీ విద్యాశాఖ, టిబిఐ మధ్య ఒప్పందం తర్వాత ఏ మేరకు పురోగతి సాధించారనే అంశంపై ఇద్దరు నేతలు సుదీర్ఘంగా సమీక్షించారు. రాష్ట్రంలో అమలుచేస్తున్న నైపుణ్యాభివృద్ధి ఎజెండా, స్కిల్ సెన్సస్, దేశం వెలుపల యువతకు ఉపాధి వంటి అంశాల్లో టిబిఐ సాంకేతిక మద్దతుపై ఈ సమావేశంలో చర్చించారు. గ్లోబల్ ఇనిస్టిట్యూట్ ఫర్ గుడ్ గవర్నెన్స్ సలహాబోర్డులో చేరాల్సిందిగా టోనీ బ్లెయిర్ ను మంత్రి లోకేష్ ఈ సందర్భంగా ఆహ్వానించారు. నైపుణ్య శిక్షణ అంశాలు గ్లోబల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ గుడ్ గవర్నెన్స్ స్థాపనకు సహకారంపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, టోనీ బ్లెయిర్ ఇన్స్టిట్యూట్ మధ్య ఒప్పందం కుదిరింది. ఆగస్టులో విశాఖపట్నంలో జరగబోయే రాష్ట్రాల విద్యామంత్రుల కాంక్లేవ్ కు భాగస్వామిగా ఉంటుందని టోనీ బ్లెయిర్ పేర్కొన్నారు.

# విశాఖలో చేపల వేటపై ఆంక్షలు



తీరంలో జూన్ 20, 21వ తేదీల్లో అంటే.. శుక్రవారం, శనివారం చేపల వేటపై ఆంక్షలు విధించారు. ఈ రెండు రోజుల్లో ఫిషింగ్ హార్బర్ నుంచి భీమిలి వరకు చేపల వేటపై నిషేధం విధించినట్లు ఉన్నతాధికారులు వెల్లడించారు. ప్రధాని మోదీ పర్యటన నేపథ్యంలో భద్రతను కట్టుదిట్టం చేశారని.. అందులో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు వివరణ ఇచ్చారు. ఈ ఏడాది అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పెద్ద ఎత్తున నిర్వహించాలని కూటమి ప్రభుత్వం నిర్ణయించింది. విశాఖపట్నం వేదికగా నిర్వహించే ఈ కార్యక్రమానికి దాదాపు ఐదు లక్షల మంది ప్రజలు తరలి రానున్నారు. అందుకు తగ్గట్లుగా ప్రభుత్వం ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేసింది. ఈ కార్యక్రమానికి ప్రధాని మోదీ హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో విశాఖపట్నంలో భద్రతను కట్టుదిట్టం చేశారు. సముద్రంలో మత్స్య సంపద వృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం విధించిన రెండు నెలల నిషేధ కాలం శనివారంతో అంటే.. జూన్ 14వ తేదీతో ముగిసింది. దీంతో మత్స్యకారులు చేపల వేటకు బయలుదేరారు. సముద్రంలో మత్స్య సంపద వృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం విధించిన రెండు నెలల విరామం జూన్ 14వ తేదీతో ముగిసిన సంగతి తెలిసిందే. దీంతో చేపల వేట సాగించడానికి మత్స్యకారులు అన్నీ ఏర్పాట్లు చేసుకున్నారు. ఈ ఏడాది ఏప్రిల్ 14వ తేదీ అర్ధరాత్రి నుంచి జూన్ 14వ తేదీ అర్ధరాత్రి వరకు సముద్రంలో చేపలు, రొయ్యలు, ఇతర సంపద వేటపై ప్రభుత్వం నిషేధం విధించిన విషయం విదితమే.

# ఏపీ లాసెట్ ఫలితాలు విడుదల



విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, వారిలో 20,826 మంది అర్హత సాధించినట్లు ఆయన తెలిపారు. మరోసారి బాలికలే టాపర్లుగా నిలిచి తమ ప్రతిభను చాటారని మంత్రి ప్రశంసించారు. పరీక్షలో విజయం సాధించిన విద్యార్థులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలియజేశారు. రాష్ట్రంలోని న్యాయ కళాశాలల్లో మూడేళ్ల, ఐదేళ్ల ఎల్ఎల్‌బీతో పాటు పీజీ కోర్సుల్లో ప్రవేశాల నిమిత్తం శ్రీపద్మావతి మహిళా విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో జూన్ 5వ తేదీన ఏపీ లాసెట్-2025 పరీక్షను ఆన్‌లైన్ విధానంలో నిర్వహించిన విషయం విదితమే. హోమ్ పేజీలో కనిపించే లాసెట్ ఫలితాల లింక్‌పై క్లిక్ చేసి, తమ రిజిస్ట్రేషన్ నంబర్, లాసెట్ హాల్‌టికెట్ నంబర్ మరియు పుట్టిన తేదీ వివరాలను నమోదు చేయడం ద్వారా ర్యాంక్ కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. అడ్మిషన్ల ప్రక్రియలో ఈ ర్యాంక్ కార్డు చాలా కీలకమైనది కాబట్టి దీన్ని భద్రంగా ఉంచుకోవాలని అధికారులు సూచించారు. అంతేకాకుండా, ఏపీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'మనమిత్ర' వాట్సాప్ సర్వీస్ ద్వారా కూడా ఫలితాలను సులభంగా తెలుసుకోవచ్చు. ఇందుకోసం 9552300009 అనే వాట్సాప్ గవర్నెన్స్ నంబర్‌కు మెసేజ్ పంపి, ఆ తర్వాత 'విద్యా సేవలు' ఆప్షన్‌ను ఎంచుకుని, 'ఏపీ లాసెట్ ఫలితాలు-2025' పై క్లిక్ చేయడం ద్వారా ర్యాంక్ కార్డును పొందవచ్చు. లాసెట్ పరీక్షలో సాధించిన ర్యాంకులు, రిజర్వేషన్ల ఆధారంగా అభ్యర్థులకు కళాశాలల్లో సీట్లను కేటాయిస్తారు. ఫలితాలు వెలువడిన నేపథ్యంలో, ఉన్నత విద్యామండలి త్వరలోనే కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను ప్రకటించనుంది.

# షర్మిల ఫోన్ ట్యాపింగ్ ఆరోపణలపై స్పందించిన జగన్

మొదటి పేజీ తరువాయి వ్యాఖ్యలు చేశారు. ఈ ఆరోపణలపై జగన్ తాడేపల్లిలో జరిగిన మీడియా సమావేశంలో తొలిసారిగా స్పందించారు. షర్మిల ఫోన్ ను ట్యాపింగ్ చేశారో లేదో తనకు తెలియదని ఆయన అన్నారు. గతంలో షర్మిల తెలంగాణ రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉన్నారని చెప్పారు. తనకు తెలంగాణ వ్యవహారాలతో సంబంధం లేదని తెలిపారు. ఫోన్ ట్యాపింగ్ తో తనకు సంబంధం లేదని చెప్పారు. గుంటూరు జిల్లా తాడేపల్లిలో జరిగిన మీడియా సమావేశంలో ఈ వ్యాఖ్యలపై మాజీ సీఎం, వైఎస్ఆర్ కాంగ్రెస్ అధినేత వైఎస్ జగన్ స్పందించారు. షర్మిల ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై తొలిసారి స్పందించారు వైసీపీ అధినేత జగన్. వైఎస్ షర్మిల ఫోన్ ట్యాపింగ్ చేశారో.. లేదో.. తనకు తెలియదన్నారు. గతంలో తెలంగాణ రాజకీయాల్లో షర్మిల యాక్టివ్‌గా ఉన్నారు. అందుకే చేసి ఉంటారేమో అన్న అనుమానం వ్యక్తం చేశారు. తెలంగాణ వ్యవహారంతో తనకు సంబంధం లేదని వైఎస్ జగన్ తేల్చి చెప్పారు.

# రౌడీలకు విగ్రహాలు పెడతారా..

మొదటి పేజీ తరువాయి నాయకుల గురించి ప్రజలు ఆలోచించాలని కోరారు. 'కొందరికి క్రైమ్ కూడా అలవాటు అయిపోయింది. అంతా యోగా చేస్తే పబ్లిక్ అటెన్షన్ డైవర్ట్ చేయాలని ఇలాంటివి చేస్తున్నారు. ఇప్పుడు రఫ్ఫా రఫ్ఫా అంటున్నారు. గంగమ్మ జాతరలో పొట్టేలు నరికినట్లుగా నరికేస్తాం అంటున్నారు. ఒకప్పుడు చెడ్డ లక్షణాలు ఉన్న వ్యక్తిని రాజకీయాల్లో దూరం పెట్టేవారు. ఇప్పుడు వారినే వెనకేసుకుని తిరుగుతున్నారు. మేము ఎప్పుడైనా పోలీసులు వద్దంటే నిబంధనలకు విరుద్ధంగా వెళ్లామా. గంజాయి, బెట్టింగ్ బ్యాచ్, అత్యాచారాలు చేసే వారికి విగ్రహాలు పెడుతున్నారు. ఏపీలో గంజాయి చాలా వరకు కంట్రోల్ చేశాం. గంజాయి, డ్రగ్స్ అరికట్టడానికి ఈగల్ టీం ఏర్పాటు చేశాం' అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.- **జగన్ హయాంలో ఎన్నో అరాచకాలు...**

'గత జగన్ ప్రభుత్వ హయాంలో ఎన్నో అరాచకాలు జరిగాయి. తాను చేసిందే చట్టం అంటే ఎలా కుదురుతుంది. మీరు మారాలి.. లేకుంటే ప్రజలు మార్చాలి. వైసీపీ నేతలు సమాజానికే పెద్ద సమస్యగా మారిపోయారు. అన్ని నేరాల్లో వాళ్లే ఉంటున్నారు.. మళ్లీ రాజకీయం చేస్తున్నారు. ప్రశాంతంగా ఉండే కుప్పంలో అలజడి సృష్టించే ప్రయత్నం చేస్తున్నారు. తప్పుడు పనులతో అతలాకుతలం చేస్తామంటే సరికాదు. ఏడాది క్రితం చనిపోయిన వ్యక్తికి ఇప్పుడు పరామర్శా. వైసీపీ హయాంలోనే నాగమల్లేశ్వరరావు చనిపోయాడు. 'ఏపీ మొత్తం ఒక మంచి పని చేస్తే వైసీపీ నేతలు మాత్రం నేరాలకు పాల్పడుతున్నారు. నేరస్థుల మెంటాలిటీ అలానే ఉంటుంది. ఇష్టానుసారం వ్యవహరిస్తే చట్టం ఊరుకోదు. విచిత్రమైన మనస్తత్వం ఉన్నవాళ్లు అలా మాట్లాడుతారు. ఆయన చేసిన పనులను చూసి జనం ఆ తీర్పు ఇచ్చారు. జగన్‌కు సత్తెనపల్లి పర్యటన నిమిత్తం 3 కార్లు, 100 మంది జనానికి మాత్రమే ఏపీ పోలీసులు అనుమతి ఇచ్చారు. అంతకంటే ఎక్కువమంది ఎలా వెళ్తారు. మేం ప్రతిపక్షంలో ఉన్నప్పుడు మాకు అనుమతులు ఇచ్చారా. 2029లో ఎన్నికలు ఉంటాయి.. ఇప్పుడు నీ వెంట వచ్చిన జనాన్ని చూసి మేము ఎందుకు భయపడతాం. అప్పటికీ నీ ఆటలు ఎలా సాగుతాయనేది చూస్తాం. మీ భవిష్యత్తును తీర్చిదిద్దే నాయకుడి విషయంలో జాగ్రత్తగా ఉండాలి. రాష్ట్ర నాయకుడిని ఎన్నుకునేటప్పుడు ఎంత జాగ్రత్తగా ఉండాలి. ప్రజలు అడిగితే మేము సమాధానం చెబుతాం. కానీ మా నేతలను వైసీపీ శ్రేణులు నిలదీస్తే తాట తీస్తాను .. ఇందులో సందేహం లేదు. వైసీపీ నేతల వాహనం ఢీకొని చనిపోతే పట్టించుకోరా. రౌడీయిజం చేయాలని అందరినీ ప్రోత్సహిస్తున్నారు' అని సీఎం చంద్రబాబు ప్రశ్నల వర్షం కురిపించారు.

# జగన్ రౌడీలను ఏకం చేస్తున్నారు



మొదటి పేజీ తరువాయి గడుపుకోవాలని చూస్తున్నారని పయ్యావుల విమర్శించారు. రాష్ట్రంలో రౌడీలను తన వెనక నడవమని జగన్ చెప్తున్నారని.. జగన్ ఎప్పుడూ భయపెట్టి రాజకీయం చెయ్యాలని అనుకుంటారని పయ్యావుల చెప్పారు. 'అధికారంలో ఉన్నప్పుడు హౌస్ అరెస్ట్‌లు చేశారు. అధికారం పోయాక రౌడీలను ఏకం చేస్తున్నారు. రాజును రాజ్యం నుంచి తరిమేస్తే చాణుక్యుడు బందిపోటులను ఏకం చెయ్యి అని సలహా ఇస్తాడు.. ఇప్పుడు అదే సలహాను జగన్ ఫాలో అవుతున్నారు. గంజాయి, బ్లేడ్ బాచ్‌లను జగన్ ప్రోత్సాహిస్తున్నారు. రాజారెడ్డి రాజ్యాంగం అని ఫ్లెక్సీలు కట్టి, రప్పా..రప్పా నరుకుతాం అంటున్నారు.' అని కేశవ్ తూర్పారబట్టారు. వైఎస్ జగన్ పల్నాడు పర్యటనలో తలెత్తిన పరిణామాలపై మంత్రి పయ్యావుల అమరావతిలో మీడియాతో మాట్లాడారు. జగన్ కోసం వైసీపీ నేతలు, వాళ్లు తయారు చేసిన రౌడీలు పెట్టిన కటౌట్లు ప్రజల్ని భయపెట్టేలా ఉన్నాయన్నారు. నక్సలైట్లను చూసి కలబడి నిలబడిన నాయకుడు చంద్రబాబైతే, రౌడీలను సమీకరించి, కొత్త రౌడీలను తయారు చేసి రాష్ట్రాన్ని, రాష్ట్ర ప్రజల్ని భయపెట్టాలనుకునే వ్యక్తి జగన్ అని పయ్యావుల అన్నారు. ఏడాది క్రితం చనిపోయిన వ్యక్తి కుటుంబానికి ఇప్పుడు పరామర్శనా? పరామర్శ పర్యటనలో ఇద్దరు చనిపోతే పరామర్శించలేదే అని పయ్యావుల నిలదీశారు. సొంత బాబాయి కుటుంబాన్ని జగన్ ఎందుకు పరామర్శించలేదని కూడా పయ్యావుల చురకలంటించారు.

శుక్రవారం
20 - 06 - 2025

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# రజక వృత్తిదారులకు సామాజిక రక్షణ చట్టం ఏర్పాటు చేయాలి

మన గళం,కర్నూలు సిటి : రజక శిరీష పై దాడి సిగ్గుచేటు రజక వృత్తిదారులసంఘం జిల్లా కార్యదర్శి సి గురుశేఖర్ రజక వృత్తిదారులకు భద్రత కల్పించాలని, రజక శిరీష పై దాడి సిగ్గు చేటు రజక శిరీష పై దాడిని ఖండిస్తూ జిల్లా ఆఫీస్ ఐలమ్మ కార్యాలయంలో పాత్రికేయుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా రజక వృత్తిదారుల సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి సి గురుశేఖర్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రజకులపై రజక శిరీష అనేమహిళలపై కుప్పం నియోజకవర్గం నారాయణపురం గ్రామంలో భర్త చేసిన అప్పు 80 వేల రూపాయలు కట్టాలని రజక మహిళ శిరీషను చెట్టుకు కట్టేసి కొట్టడం రాష్ట్రవ్యాప్తంగా సంచలనం సృష్టించిందన్నారు. ఇలాంటి ఆకృత్యాలకు అంతే లేకుండా పోయిందన్నారు. నేడు సాక్షాత్తు రాష్ట్ర ముఖ్యమంత్రి నియోజకవర్గమైన కుప్పంలో ఒక రజక మహిళను చెట్టు కట్టి తీవ్రంగా హింసించి డబ్బులు వసూలు చేసే కార్యక్రమాన్ని నిర్వహించారన్నారు అగ్రవర్ణాలకు జరిగి ఉంటే ఈపాటికి రాష్ట్రమంతా కూడా అల్లాడిపోయేది అన్నారు. అందుకే రజకులకు ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మాదిరిగా సామాజిక రక్షణ చట్టం తీసుకురావాలని సంఘం కోరుతున్నది.బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని రజకులపై దాడులు చేయాలంటే ఆలోచించే పరిస్థితి ఏర్పడేది అన్నారు.సాక్షాత్తు ముఖ్యమంత్రి జిల్లా నియోజకవర్గంలో ఇలాంటి ఘటనలు జరగడం చాలా దుర్మార్గం ఇప్పటికైనా ముఖ్యమంత్రి గారు హోంమంత్రి స్పందించి తక్షణమే నిందితులను అరెస్టు చేసి శిక్షించాలని బాధ్యతలకు న్యాయం చేయాలని ఏపీ రజక వృత్తిదారుల సంఘం కర్నూలు




జిల్లా కమిటీ డిమాండ్ చేస్తుంది ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు ముక్కన్న జిల్లా ఉపాధ్యక్షులు శేషాద్రి. ట్రెజరర్ సిహెచ్ శ్రీనివాసులు సహకార దర్శి సి జయమ్మ. రాముడు. ఉపాధ్యక్షులు పర్ల సుంకన్న శేఖర్ బాబు. పత్రికా ప్రకటన ద్వారా తెలియజేస్తున్నాం మరియు నగర నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తిని సమున్నతంగా మార్చే శక్తి యోగాకు ఉన్నది



– నగరపాలక సహాయ కమిషనర్

మనగళం, కర్నూలు :వ్యక్తి సర్వతోముఖాభివృద్ధికి యోగ ఎంతగానో తోడ్పడుతుందని, ప్రతి వ్యక్తిలో నిద్రాణమైఉన్న శక్తులను మేల్కొల్పి, తనను తానుగా నిరూపించుకునే విధంగా ముందుకు తీసుకుపోగల శక్తి యోగాకు ఉన్నదని, అందుకే ప్రపంచ దేశాల మేధావులందరుకూడా యోగాను అభ్యాసం చేస్తున్నారని, యోగపై అనేక పరిశోధనలు కూడా జరుగుతున్నాయని, నగరపాలక సహాయ కమిషనర్ కె.వి. సతీష్ కుమార్ రెడ్డి అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో 11వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని బి.తాండ్రపాడు నందున్న ది క్రెడో పాఠశాల నందు ఏర్పాటుచేసిన సామూహిక యోగాసనాల కార్యక్రమానికి వారు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి మాట్లాడుతూ తిరుమల తిరుపతి దేవస్థానములు ఆధ్వర్యంలో ప్రతి జిల్లా కేంద్రంలో సామూహిక యోగా కార్యక్రమాలను ఏర్పాటు నిర్వహిస్తున్నదని, కర్నూలునందు ది క్రెడో పాఠశాల సహకారంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ది క్రెడో పాఠశాల కరస్పాండెంట్ శ్రావ్య కార్తీక్, లలితా పీఠం పీఠాధిపతులు మేడా సుబ్రహ్మణ్యం స్వామి, యోగా మాస్టర్ అనంత అనిల్ కుమార్, ధార్మిక ప్రవచకులు జి. బలరామాచార్య, వెల్దుర్ది హనుమాన్ విగ్రహ ప్రతిష్టాపకులు రామాంజనేయులు స్వామి, లక్ష్మి రెడ్డి, పాఠశాల బోధన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు. యోగా మాస్టర్ అనంత అనిల్ విద్యార్థులందరితో సూర్య నమస్కారాలు తదితర యోగాసనాలు అభ్యాసం చేయించారు.

# 25వ తేదీన జరిగే ఆటో యూనియన్ ఓల్డ్ సిటీ సిఐటియు నగర మహాసభలను జయప్రదం చేయండి

మన గళం,కర్నూలు : ఏపీ ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ సిఐటియు ఓల్డ్ సిటీ నగర కమిటీ మహాసభలు ఈనెల 25వ తేదీన అంబేద్కర్ భవన్ రాజ్ విహార్ సెంటర్ నందు జరుగుతున్నాయని ఈ మహాసభ జయప్రదానికై నగర ఆటో కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని మహాసభలను జయప్రదం చేయాలని సిఐటియు నగర ప్రధాన కార్యదర్శి విజయ రామాంజనేయులు ఏపీ ఆటో అండ్ ట్రాలీ డ్రైవర్స్ యూనియన్ సిఐటియు ఓల్డ్ సిటీ ప్రధాన కార్యదర్శి పీ మెహమూద్ ,ఆటో కార్మికులకు పిలుపునిచ్చారు. 25వ తేదీ బుధవారం జరిగే మహాసభను జయప్రదానికై చిన్న పార్క్ ఆటో స్టాండ్ బాలాజీ హాస్పిటల్ ఆటో స్టాండ్ మాసుంభాష దర్గా ఆటో స్టాండ్ జోహారాపురం పై ఆటో స్టాండ్ ఆటో కార్మికుల విస్తృత సమావేశం వారి అడ్డాలలో జరిగింది ఈ సమావేశాలకు ఆటో యూనియన్ నగర ఉపాధ్యక్షులు దూదేకొండ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన సిఐటియు ప్రధాన కార్యదర్శి విజయ రామాంజనేయులు ఆటో యూనియన్ ఓల్డ్ సిటీ,నగర కార్యదర్శి పి.మహమూద్ మాట్లాడుతూ ఆటో కార్మికుల కోసం నిరంతరం పోరాటాలు నిర్వహించి వారి సమస్యల పరిష్కారం కోసం సిఐటియు కృషి చేస్తున్నదని గత మూడు సంవత్సరాల కాలంలో ఆటో కార్మికులపై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వేస్తున్న భారాలకు వ్యతిరేకంగా అనేక పోరాటాలు సిఐటియు నిర్వహించిందని, రానున్న కాలంలో ఆటో కార్మికుల అనేక సమస్యలపై తీర్మానం ద్వారా పోరాటాలు నిర్వహిస్తామని వారు పేర్కొన్నారు ఆటో కార్మికులు జీవో నెంబర్ 21 ద్వారా ఎదుర్కొంటున్న ఆర్థిక సమస్యలు ఆటోమేటిక్ టెస్టింగ్ సెంటర్లు రద్దు చేయాలని ప్రమాదకర భారత న్యాయ సంహిత సెక్షన్ 106/1 106/2లను వెంటనే రద్దు చేయాలని ఆటో కార్మికులకు స్టాండ్లు ప్రభుత్వమే ఏర్పాట్లు చేసి మౌలిక సదుపాయాలు కల్పించాలని తదితర డిమాండ్లతో ఈ మహాసభలో చర్చించి తీర్మానాల ద్వారా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు నూతన కమిటీ ఎన్నుకోవడం జరుగుతుంది తెలిపారు కావున నగర ఆటో డ్రైవర్ల అందరూ




25వ తేదీన జరిగే మహాసభకు అధిక సంఖ్యలో లిహాజరుకావాలని వారు డ్రైవర్లకు పిలుపునిచ్చారు. అనంతరం ఆటో స్టాండ్ నూతన కమిటీలను ఆటో కార్మికులు ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ నగర అధ్యక్షులు రవి ఆటో యూనియన్ నాయకులు త్యాగరాజు నూర్ బాషా రామకృష్ణ మరియు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# పెండింగ్ వేతనాలు చెల్లించాలి




మనగళం, కర్నూలు :పాఠశాలలో పనిచేస్తున్న ఆయాలకు నైట్ వాచ్మెన్ లకు పెండింగ్ వేతనాలు చెల్లించాలని ఈనెల 23వ తేదీన ఎంఈఓ ల ఆఫీసులో వద్ద ఆందోళనకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. 2025 మార్చి ఏప్రిల్ మే నెలల పెండింగ్ వేతనాలు పాఠశాలలో పనిచేస్తున్న ఆయాలకు పాఠశాలలో పనిచేస్తున్న నైట్ వాచ్మెన్ లకు తక్షణమే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 23న సోమవారం ఉదయం 11 గంటలకు జిల్లాలో ఉన్న అన్ని ఎంఈఓ ల ఆఫీసుల వద్ద ఆందోళనకు సిద్ధం కండిని సిఐటియు జిల్లా కార్యదర్శి జే నాగేశ్వరరావు కార్మికులకు పిలుపునిచ్చారు ప్రశాలలో పనిచేస్తున్న ఆయాలు పాఠశాలలో పనిచేస్తున్న నైట్ వాచ్మెన్ ల వర్కర్స్ కార్యకర్తల సమావేశం కార్మిక కర్షక భవన్లో రాజు అధ్యక్షతన జరిగింది సమావేశానికి ముఖ్యఅతిథిగా సిఐటి జిల్లా కార్యదర్శి నాగేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వము బడ్జెట్ లేదని బడ్జెట్ వచ్చిన వెంటనే పెండింగ్ వేతనాలు చెల్లిస్తామని అధికారులు ప్రచారం చేస్తున్నారని ఇది వాస్తవం కాదని తల్లికి వందనం ప్రతి విద్యార్థి 2000 రూపాయలు జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో ఆయన ఖాతాలో జమ అవుతున్నాయని కొన్ని కోట్ల రూపాయలు ప్రస్తుతం ఉన్నాయని, ఆ డబ్బులు స్కూల్ అభివృద్ధికి శానిటేషన్ వర్కర్స్ వేతనాలకు ఖర్చు పెట్టాలని ప్రభుత్వ నిబంధనలు చెబుతున్నాయని తక్షణమే ఆ డబ్బుల నుండి మూడు నెలల బకాయి వేతనాలు చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని అధికారులను డిమాండ్ చేశారు. పాఠశాలల్లో రోజురోజుకు పని భారం పెరుగుతున్నదని పనిభారానికి తగ్గట్టు ఆయాలను నియమించాలని అక్రమ వేధింపులు తొలగింపులు ఆపాలని, వర్కర్స్ కు ఉద్యోగ భద్రత కల్పించాలని, యూనిఫామ్ గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని ధరలకు అనుగుణంగా కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ జూలై 9న దేశవ్యాప్త సమ్మెలో వర్కర్స్ పెద్ద ఎత్తున పాల్గొన్నారు కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు. సమావేశంలో నైట్ వాచ్మెన్ వర్కర్స్ యూనియన్ నాయకులు రాజు, అబ్రహం, శ్రీరాములు ఆయాల యూనియన్ నాయకులు బజార్, అమ్మ నరసమ్మ, ప్రభావతి, నయూమిని, షబానా, జమీనా,వెంకటేశ్వరమ్మ, హఫీజ, సులోచన తదితరులు పాల్గొన్నారు.

# భవిష్యత్ ప్రధాని రాహుల్ గాంధీ

– ఎం సుధాకర్ బాబు




మనగళం, కర్నూలు :భవిష్యత్ ప్రధాని రాహుల్ గాంధీ గారని మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు గారు అభిప్రాయపడ్డారు. ఇటీవల కేంద్రంలో ఏర్పడిన ఎన్డీఏ కూటమి ప్రభుత్వం తెరచాపలేని నావ లాంటిదని సముద్రంలో తెరచాప లేకుండా నావ ఎలా ప్రయాణిస్తుందో ఈ ప్రభుత్వం అలా కొనసాగుతుందని ఏ క్షణాన కూలుతుందో ఎవరికి తెలియదని మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు ఎద్దేవా చేశారు. గురువారం రాహుల్ గాంధీ గారి బర్త్ డే సందర్భంగా కర్నూలు జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సుధాకర్ బాబు మాట్లాడుతూ రాష్ట్రానికి ప్రత్యేకహోదా, విభజన చట్టంలోని హామీలు నెరవేర్చి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర భవిష్యత్ రాహుల్ గాంధీ గారితోనే సాధ్యమని, 2004, 2009 రెండు పర్యాయాలు అంది వచ్చిన ప్రధాని పదవిని త్యాగం చేసిన ఘనత రాహుల్ గాంధీకి దక్కుతుందని దేశంలో ఏ నాయకుడు చేయని విధంగా దేశ వ్యాప్తంగా ప్రజల కష్టాలు తెలుసుకునేందుకు భారత్ జోడో యాత్ర పేరుతో పాదయాత్ర చేసిన ఏకైక వ్యక్తి రాహుల్ గాంధీ మాత్రమేనని సుధాకర్ బాబు అన్నారు. దేశం అంత రాహుల్ గాంధీ వైపు ఎదురు చూస్తున్న ఈ తరుణంలో ఆంధ్రప్రదేశ్ కి సున్నితమైన అంశంగా ఉన్న ప్రత్యేకహోదా, విభజనహామీల విషయంలో న్యాయం చేయగలిగింది ఒక్క రాహుల్ మాత్రమేనని తెలియజేశారు. భారత్ జోడో యాత్రలో రాహుల్ గాంధీకి గ్రాఫ్ పెరిగిందని దుర్బుద్ధితో మోడీ అమిత్ షాలు రాహుల్ గాంధీ గారిపై కక్షగట్టి తప్పుడు కేసులు బనాయించి పార్లమెంటు సభ్యత్వాన్ని రద్దు చేయించి రాహుల్ అధికారిక నివాసాన్ని ఖాళీ చేయించి నియంతలా వ్యవహరించారని వారు ఎన్ని కుట్రలు పన్నినా కర్ణాటకలో, తెలంగాణలో కాంగ్రెస్ విజయ డంకా మోగించిందని నేడు ఎన్డిఏ కూటమి మోడీ ప్రభుత్వం గాలిలో దీపంలా ఉందని అది ఎప్పుడు కూలుతుందో తెలియదని మోడీ ప్రభుత్వం కూలితే రాహుల్ గాంధీ గారు ఇండియా కూటమి ద్వారా ప్రధాని పదవి చేపడతారని జోష్యం చెప్పారు. ముందుగా పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తల సమక్షంలో సుధాకర్ బాబు గారు కేక్ కట్ చేసి రాహుల్ గాంధీ గారికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసి అధ్యక్షులు కే బాబు రావు, పిసిసి మాజీ ప్రధాన కార్యదర్శి దామోదరం రాధాకృష్ణ, కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్సీ బజారన్న, ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, కేకేసి సెల్ చైర్మన్ ఎజాజ్ అహ్మద్, జిల్లా మహిళా కాంగ్రెస్ ఎస్ ప్రమీల, డిసిసి మాజీ ప్రధాన కార్యదర్శులు పోతుల శేఖర్, షేక్ రియాజుద్దీన్, సయ్యద్ నవీద్, ఎస్సీ సెల్ జిల్లా మాజీ అధ్యక్షులు ఈ లాజరస్, ఐఎన్టియుసి సిటీ అధ్యక్షులు రేపల్లె ప్రతాప్, కిషోర్, కాంగ్రెస్ నాయకులు షేక్ మాలిక్, డబ్ల్యు సత్యరాజు, జాన్ సదానందం, అబ్దుల్ హై, రంగస్వామి, మద్దమ్మ మొదలగు వారు పాల్గొన్నారు.

# జూన్ 21 వ తేదీన జిల్లా అంతటా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

- అన్ని వేదికల్లో కచ్చితంగా ఉదయం 7 గంటలకు కార్యక్రమం ప్రారంభం కావాలి
- ఏర్పాట్లలో ఎలాంటి లోపాలు ఉండకూడదు
- జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా

మనగళం, కర్నూలు : ఈ నెల 21 వ తేదీన జిల్లా అంతటా అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు. జూన్ 21 వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవ నిర్వహణపై గురువారం మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపిడిఓ లు, తహసీల్దార్లు తదితరులతో జిల్లా కలెక్టర్ టెలి కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 21 తేదీన అన్ని వేదికల్లో కచ్చితంగా ఉదయం 7 గంటలకు యోగా కార్యక్రమం ప్రారంభం కావాలని అధికారులను ఆదేశించారు. ఉదయం 6.15 గంటలకు వెన్యూ లో అంతా సిద్ధంగా ఉండాలని కలెక్టర్ ఆదేశించారు. యోగా చేసేందుకు మ్యాట్స్ తప్పనిసరిగా ఏర్పాటు చేయాలన్నారు. తాగునీరు, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ తదితర ఏర్పాట్లు చేయాలన్నారు. ఏర్పాట్ల కోసం నిధులు విడుదల చేశామని, ఎలాంటి లోపాలు ఉండకూడదన్నారు. ఎక్కడైనా ఏర్పాట్లు సరిగా చేయకపోతే మండల స్పెషల్ ఆఫీసర్, ఎంపిడిఓ,తహసీల్దార్ బాధ్యత వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. నేడు సాయంత్రం లోపు అన్ని ఏర్పాట్లు పూర్తి కావాలని కలెక్టర్ ఆదేశించారు. వేదికలు, ట్రైనర్లు, ఇంచార్జి లు తదితర వివరాలను ఈ రోజు అందచేస్తామని, ఆ మేరకు వేదికల ట్రైనర్ లు, ఇంచార్జి లతో టెలి కాన్ఫరెన్స్ నిర్వహించి, ఆయా వేదికల్లో కార్యక్రమం సజావుగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న పౌరులు అందరూ ఈ కార్యక్రమం లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి మండలానికి ట్రైనర్లను రిజర్వులో ఉంచడం జరిగిందని, వారిని ఒక క్లస్టర్ పాయింట్ లో ఉంచి, ఎక్కడైనా ట్రైనర్ లు లేకపోతే వెంటనే వారిని పిలుచుకునేలా ఏర్పాటు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో పాల్గొనే పబ్లిక్ అంతా కవర్ అయ్యేలా ఫోటోలు, వీడియో లు తప్పనిసరిగా తీసి ఆన్లైన్ లో అప్లోడ్ చేయాలన్నారు. ప్రజా ప్రతినిధులను ఈ కార్యక్రమాల్లో భాగస్వాములను చేయాలన్నారు. ప్రజలకు కూడా కార్యక్రమం గురించి తెలిసేలా చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్లు, అన్ని మండలాల మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీవోలతో మాట్లాడి ఏర్పాట్ల గురించి తెలుసుకున్నారు.. ఆయా మున్సిపాలిటీ లు, మండలాల్లో వేదికల ఏర్పాటు, ట్రైనర్లు, ఎంతమంది రిజిస్టర్ అయ్యారు, అన్ని ఏర్పాట్లు చేశారా అని కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. టెలి కాన్ఫరెన్స్లో మండల స్పెషల్ ఆఫీసర్లు, ఎంపీడీవోలు, తహసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ఎమ్మెల్యే పై, గుడిసె క్రిష్ణమ్మ పై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలి

మనగళం, కర్నూలు :ఆదోని బిజెపి ఎమ్మెల్యే పై, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గుడిసె కృష్ణమ్మపై వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు గారు డిమాండ్ చేశారు. గురువారం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో సుధాకర్ బాబు గారు మాట్లాడుతూ ఆదోని మండలం ధనాపురం గ్రామంలో జరిగిన కూటమి ప్రభుత్వం సంవత్సర పాలన సంబరాలు జరుపుకుంటూ గుడి దగ్గర జరిగిన సభలో దళితుడైన సర్పంచ్ చంద్రశేఖర్ ను అవమానించడం బాధాకరమన్నారు. సర్పంచ్ చంద్రశేఖర్ వేదిక దగ్గరికి వచ్చిన వేదికపైకి పిలవకుండా క్రింద నిలబెట్టి మాట్లాడటం దళిత జాతికి అవమానకరమని ప్రజా ప్రతినిధులు కూటమి నాయకులు, రాజ్యాంగ హక్కులను గౌరవించి సాటి మనిషిని మనిషిగా చూడటం నేర్చుకోవాలని హితవు పలికారు. ఒకపక్క మమ్ములను ఎస్టీ జాబితాలో చేర్చాలని అడుగుతూ ఎస్సీలను అవమాన పరచడం ఎంతవరకు సమంజసం అని సుధాకర్ బాబు గారు ప్రశ్నించారు. జిల్లా కలెక్టర్ గారు, ఎస్పీ గారు మంచి పరిపాలన అందిస్తున్నారని మంచి పేరు ఉందని ఆదోని ఎమ్మెల్యే పైన, గుడిసె కృష్ణమ్మ పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని ఈ కేసును సుమోటోగా తీసుకోవాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ తరపున డిమాండ్ చేస్తున్నామని సుధాకర్ బాబు గారు తెలియజేశారు. అనంతరం మాజీ డిసిసి అధ్యక్షులు కే బాబురావు మాట్లాడుతూ చంద్రశేఖర్ గారిని స్టేజి మీదకు పిలవకుండా అవమానపరిచినందుకు ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి పై, గుడిసే కృష్ణమ్మ పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని తెలియజేశారు. అనంతరం జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ ఎన్సి బజారన్న గారు మాట్లాడుతూ దళిత సర్పంచ్ చంద్రశేఖర్ ను అవమానించడం దళిత జాతికి అవమానమని, కూటమి ప్రభుత్వం



వచ్చిన తర్వాత చిత్తూరు జిల్లాలో దళిత మహిళను చెట్టుకు కట్టి కొట్టడం జరిగిందని దళితులపై దాడులు ఎక్కువయ్యాయని, ఆదోని ఎమ్మెల్యే పై గుడిసె కృష్ణమ్మ పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేయాలని త్వరలో జిల్లా కలెక్టర్ గారిని, జిల్లా ఎస్పీ గారిని కలిసి వినతి పత్రం సమర్పిస్తామని తెలియజేశారు. అనంతరం కోడుమూరు కోఆర్డినేటర్ అనంతరత్నం మాదిగ మాట్లాడుతూ దళిత సర్పంచ్ చంద్రశేఖర్ స్టేజి మీదకి పిలవకుండా కిందనే నిలుచోబెట్టి ఎస్సీ అని సంబోధించి అవమానపరచడం దళిత జాతికి అవమానమని వెంటనే వారి పైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసి అధ్యక్షులు కే బాబురావు, జిల్లా ఎస్సీ సెల్ చైర్మన్ ఎన్సి బజారన్న, కోడుమూరు కోఆర్డినేటర్ అనంత రత్నం మాదిగ, ఐఎన్టియుసి జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, మైనార్టీ సెల్ జిల్లా చైర్మన్ షేక్ ఖాజా హుస్సేన్, కేకేసి చైర్మన్ ఎజాస్ అహ్మద్, జిల్లా మహిళా కాంగ్రెస్ ఎస్ ప్రమీల కాంగ్రెస్ నాయకులు సయ్యద్ నవీద్, ఎండ్లురు లాజరస్, అబ్దుల్ హై, ఐఎన్టియుసి రేపల్లె ప్రతాప్, జాన్ సదానందం కిషోర్ మొదలగు వారు పాల్గొన్నారు.

# అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

మనగళం, నంద్యాల :ఈనెల 21వ తేదీ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేసేలా జిల్లా అధికారులు సమిష్టి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి అధికారులను ఆదేశించారు. గురువారం అమరావతి ముఖ్యమంత్రి కార్యాలయం నుండి అంతర్జాతీయ యోగా దినోత్సవ నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్లతో రాష్ట్ర ముఖ్యమంత్రి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి, జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులతో మాట్లాడుతూ ఈ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని ఘనంగా, విజయవంతంగా నిర్వహించుకునేందుకు ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని ఆదేశించారు. పెండింగ్ లో ఉన్న యోగ ప్రదేశాల రిజిస్ట్రేషన్ లను వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఇందుకు సంబంధించి యోగా శిక్షకులను కూడా కేటాయింపు చేయాలన్నారు. అన్ని గ్రామ, మండల, మున్సిపల్, జిల్లా ప్రదేశాల్లో ఉ.6:30గం.లకు అందరూ హాజరై, ఫోటోలు తీసేలా చూడాలన్నారు. యోగ కార్యక్రమానికి హాజరయ్యేందుకు ప్రజా ప్రతినిధులకు ఆహ్వానాలు అందజేయాలన్నారు. అదే విధంగా జిల్లా అధికారులు సంబంధిత కార్యాలయపు సిబ్బంది అందరూ కూడా యోగ కార్యక్రమంలో పాల్గొవాలన్నారు. యోగా శిక్షణా ఇచ్చిన గురువులకు సర్టిఫికెట్స్ అందజేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యాసంస్థలు, కళాశాలలోని విద్యార్థులందరూ యోగా కార్యక్రమంలో భాగస్వాములు అయ్యేలా చూడాలని డిఈఓ, డివిఈఓ లను కలెక్టర్ ఆదేశించారు. టేక్కే మార్కెట్ యార్డులో 21వ తేదీన నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించేందుకు అవసరమైన చేయాలని నంద్యాల ఆర్డీఓ, మున్సిపల్ కమీషనర్ లను కలెక్టర్ ఆదేశించారు. అంతకుముందు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ 21వ తేదీన అంతర్జాతీయ యోగా కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున నిర్వహించి విజయవంతం చేయడానికి అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా ట్రయల్స్ రన్ నిర్వహించి పకడ్బందీ ఏర్పాట్లు చేసుకోవాలన్నారు. అనంతరం వెన్యూ రిజిస్ట్రేషన్స్, పూరైన ట్రైనింగ్స్, ఏర్పాటు చేస్తున్న సదుపాయాలు తదితర అంశాలపై సమీక్ష నిర్వహించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.


జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

# యోగాంధ్ర కార్యక్రమంలో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొనండి

- 21వ తేదీ టేక్కె మార్కెట్ యార్డులో ఘనంగా యోగాంధ్ర కార్యక్రమాలు
- జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గనియా

మనగళం, నంద్యాల :ఈ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవ సందర్భంగా జిల్లా కేంద్రంలోని టేక్కె మార్కెట్ యార్డులో పండుగ వాతావరణంలో నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమంలో జిల్లా ప్రజలు పెద్ద ఎత్తున భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి గురువారం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు. శనివారం ఉదయం 6-45 గంటల నుంచి 8 గంటల వరకు జరిగే ఈ కార్యక్రమంలో అధికారులు, సిబ్బంది, ప్రజలు చురుగ్గా పాల్గొనాలని కలెక్టర్ తెలిపారు. యోగాంధ్ర యాప్ లో నమోదైన దాదాపు 8 లక్షల మంది పౌరులు కార్యక్రమంలో భాగస్వాములు అవుతున్నట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అన్ని గ్రామాలు, మండలాలు, మున్సిపల్ పట్టణాలు, జిల్లా స్థాయిల్లో యోగాంధ్ర వెన్యూలను ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలోని పాఠశాలలు, ఇంటర్మీడియట్, డిగ్రీ, పాలిటెక్నిక్, ఐటిఐ, ఇంజనీరింగ్ కళాశాలలు, మెడికల్ కళాశాలలోని విద్యార్థులు యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేలా సంబంధిత విద్యాసంస్థల ప్రతినిధులకు ఆదేశాలు జారీ చేశామని కలెక్టర్ తెలిపారు. అంతర్జాతీయ యోగా దినోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి నెల రోజుల పాటు జిల్లావ్యాప్తంగా యోగంధ్ర కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతోందన్నారు. ఈ నెల 21వ తేదీన నంద్యాల పట్టణంలోని టేక్కె మార్కెట్ యార్డులో దాదాపు 5,000 మంది యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొనేందుకు ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలందరూ స్వచ్ఛందంగా పాల్గొని జిల్లాను ముందంజలో ఉంచేలా చూడాలన్నారు. అత్యధిక శాతం ప్రజలు భాగస్వామ్యం కావడం ద్వారా మన రాష్ట్రానికి గిన్నిస్ బుక్ ఆఫ్ రికార్డ్స్ లో స్థానం దక్కే అవకాశం ఉంటుందని కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా విశాఖపట్నంలో అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా యోగాంధ్ర కార్యక్రమం పెద్దఎత్తున నిర్వహించడం జరుగుతోందని, ఈ కార్యక్రమంలో దేశ ప్రధాని నరేంద్ర మోడీ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తదితరులు పాల్గొంటారన్నారు. యోగాను ప్రతి ఒక్కరూ సాధన చేసి ఒత్తిడిని తగ్గించుకుంటూ, మానసిక ప్రశాంతతను పొందాలన్నారు. జీవితంలో యోగాని భాగం చేసుకోవాలని, నిత్యం యోగాను ఆచరించి ఆరోగ్యాన్ని బాగుపరచుకోవాలన్నారు. జిల్లాలోని ప్రజలు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, విద్యార్థులు అందరూ అంతర్జాతీయ యోగా దినోత్సవంలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు



# ఆదోని బిజెపి ఎమ్మెల్యే పార్థసారథిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

మనగళం, నంద్యాల :ఎస్డిపిఐ నంద్యాల అసెంబ్లీ నాయకులు ఈరోజు నంద్యాల పట్టణంలోని ఒకటో పట్టణ పోలీస్ స్టేషన్లో ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని వినతి పత్రం అందజేశారు. అసెంబ్లీ నాయకులు రిజ్వాన్ ఆలం గారు మాట్లాడుతూ ఈనెల 16వ తేదీ ఆదోనిలో జరిగిన ఒక కార్యక్రమంలో గ్రామ సర్పంచును అవమానించే విధంగా ఆదోని ఎమ్మెల్యే పార్థసారధి గారు కులం గురించి వాకబు చేసి ఆయనను స్టేజి పైకి రాకుండా కిందిని నిలబెట్టి మాట్లాడించడం జరిగిందని ఇది కుల దురహంకారానికి నిదర్శనమని ఈ ఆధునిక యుగంలో కూడా ఇటువంటి కుల ప్రాతిపదికన మనుషులను స్థానం ఇచ్చే సంస్కృతి బిజెపి ఆర్ఎస్ఎస్ కు చెందినదని దీనిపై కఠినంగా వ్యవహరించాలని కోరుతూ ఫిర్యాదు చేయడం జరిగింది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో మజిద్ ఖాన్, ఎజాస్ హూసేన్, కరీముల్లా, సుల్తాన్ ,సోహెల్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# వికలాంగులు, వృద్ధుల కోసం జిల్లాలో ప్రత్యేక శిబిరాల ఏర్పాటు

మన గళం,నంద్యాల కలెక్టరేట్ : వికలాంగులు మరియు వృద్ధులకు అవసరమైన సహాయాలు, ఉపకరణాలు ), సాయపరికరాలు ఉచితంగా అందించేందుకు జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాలలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ శిబిరాలు నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు బైరెడ్డి శబరి చొరవతో కేంద్ర ప్రభుత్వానికి చెందిన ఏడిఐపి పథకం కింద, ఆర్టిఫిషియల్ లింబ్స్ మానుఫాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా సహకారంతో ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈనెల 26వ తేదీ నంద్యాల మున్సిపల్ టౌన్ హాలులో, 28వ తేదీ నందికొట్కూరు మండల పరిషత్ కార్యాలయంలో, జులై 1వ తేదీ ఆళ్లగడ్డ మండల పరిషత్ కార్యాలయంలో, జూలై 4వ తేదీ ఆత్మకూరు మండల పరిషత్ కార్యాలయంలో, జూలై 8వ తేదీ బనగానపల్లి మండల పరిషత్ కార్యాలయంలో, జూలై 11వ తేదీ డోన్ మండల పరిషత్ కార్యాలయంలో, జూలై 15వ తేదీ పాణ్యం మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ శిబిరాలు ఉదయం 11:00 గంటల నుంచి సాయంత్రం 5:00 గంటల వరకు నిర్వహించబడతాయన్నారు. ఈ శిబిరాల నిర్వహణకు అవసరమైన సాంకేతిక నిపుణులను తక్షణమే నియమించాలని అలింకో ప్రతినిధులకు సూచించామని కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు



# ఈ నెల 23న కూటమి ప్రభుత్వ తొలి వార్షికోత్సవ సభ

మన గళం,అమరావతి : ఏ.పి.లో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తైన సందర్భంగా తొలి వార్షికోత్సవ సభనిర్వహించనున్నారు. 'సుపరిపాలన తొలి అడుగు' పేరుతో జూన్ 23న సాయంత్రం 5 గంటలకు వెలగపూడి సచివాలయం వెనుక ప్రాంతంలో నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. జూన్ 12వ తేదీనే ఈ సభ జరగాల్సి ఉండగా, అహ్మదాబాద్ విమాన ప్రమాదం కారణంగా వాయిదా వేశారు.



# రోడ్డుప్రమాదంలో డిఐపిఆర్ సిబ్బంది బి.నాగరాజు మృతి



మనగళం, నంద్యాల :మిడుతూరు మండలం రోళ్లపాడు మలుపు వద్ద గురువారం ఉదయం 5-30 గంటలకు జరిగిన రోడ్డు ప్రమాదంలో నంద్యాల జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయపు ఆఫీస్ సబార్డినేట్ బి. నాగరాజు హఠాన్మరణం చెందారు. ఈ ప్రమాదంపై జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపాన్ని తెలియజేసారు. బాధిత కుటుంబానికి ప్రభుత్వం తరపున అవసరమైన సహాయం అందించాలని డిపిఆర్ఓ, నందికొట్కూరు తాసిల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు. డిఐపిఆర్ఓ కార్యాలయపు సిబ్బంది కూడా నాగరాజు మృతి పట్ల తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తూ తమ సంతాపాన్ని తెలిపారు.

# యోగాంధ్ర కార్యక్రమానికి పగడ్బందీ ఏర్పాట్లు చేయండి

- పెండింగ్ ఉన్న యోగా వేదికలు నమోదు కావాలి
- క్లీన్ మైండ్-క్లీన్ బాడీ స్వచ్ఛఆంధ్ర
- స్వర్ణాంధ్రలో కూడా భాగస్వామ్యం కావాలి
- జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా



మనగళం, నంద్యాల :యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేసేలా పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలు, తహశీల్దార్లు, స్పెషల్ ఆఫీసర్లతో యోగాంధ్ర సన్నద్ధతపై జిల్లా కలెక్టర్ సమావేశం నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ హాలులో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్, జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఈ నెల 21వ తేదీన అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలోని టేక్కె మార్కెట్ యార్డులో నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమానికి పూర్తి స్థాయి ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదే విధంగా పెండింగ్ ఉన్న యోగా వేదికలను సాయంత్రం నాటికి పూర్తి చేయాలని మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలను కలెక్టర్ ఆదేశించారు. విశాఖపట్నంలో ఏ తరహాలో యోగా ప్రక్రియలు నిర్వహిస్తారో అదే తరహాలో జిల్లా, యోగ వేదికల వద్ద యోగా ప్రక్రియలు నిర్వహించేలా లింక్ ఇవ్వడం జరుగుతుందని అందుకు తగిన చర్యలు తీసుకోవాలన్నారు. నిర్దిష్ట యోగ ప్రదేశాలకు ఉ.6:15 గం.లకు ప్రజలు వచ్చేలా చూడాలన్నారు. యోగ సాధన జరిగే చోట తప్పనిసరిగా యోగ సాధన చేసే వారి ఫొటోస్ తీసి అప్లోడ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొనేలా వారిని ఆహ్వానించాలన్నారు. అదేవిధంగా పాఠశాలలు, కళాశాలలో కూడా విద్యార్థులు పెద్ద ఎత్తున యోగా కార్యక్రమంలో భాగస్వామ్యం అయ్యేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం కూడా 21వ తేదీ శనివారం నాడు క్లీన్ మైండ్ క్లీన్ బాడీ అనే థీమ్ తో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఏ ప్రదేశంలో అయితే యోగ కార్యక్రమాలు చేయడానికి ఏర్పాట్లు చేశారో అదే ప్రదేశంలో పరిశుభ్రం చేసి సదరు ఫోటోలను యాప్ లో అప్లోడ్ చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.

# రాష్ట్రంలో పారిశుధ్య కార్మికుల కాళ్లు కడిగిన ఏకైక ఎమ్మెల్యే నేనే

- కావాలని కొందరు కూటమిపై కుట్రలు చేస్తున్నారు
- క్షమాపణ చెప్పిన ఆదోని ఎమ్మెల్యే



మన గళం,ఆదోని : ఆదోని మండలం దానాపురం గ్రామంలో ఈనెల 16వ తేదీన ప్రజల కోసం పార్థసారధి కార్యక్రమానికి వెళ్లిన ఆదోని ఎమ్మెల్యే పార్థసారథి సమస్యలు తెలుసుకున్న అనంతరం దేవాలయ ప్రాంగణంలో ప్రజల ఉద్దేశించి ప్రసంగించారు. ఆ సందర్భంలో స్థానిక సర్పంచ్ చంద్రశేఖర్ కింద నిల్చుడానికి గమనించిన ఎమ్మెల్యే పైకి రావాలని పిలుపునిచ్చారు. అయితే పక్కనే ఉన్న టిడిపి నాయకురాలు గుడిసె కృష్ణ కలగజేసుకొని ఆయన ఎస్సీ అంటూ ఎమ్మెల్యేకు నచ్చజెప్పి ప్రయత్నం చేశారు. సర్పంచ్ ను కింద నిల్చోవాలని సూచించారు. ఇదే సంఘటనపై గత మూడు రోజులుగా సోషల్ మీడియాలో వైరల్ కావడంతో గురువారం ఉదయం మీడియా సమావేశంలో ఎమ్మార్పీఎస్ నాయకుల ఆధ్వర్యంలో వివరణ ఇచ్చారు. దళిత గిరిజనుల రాజకీయ అభివృద్ధి కొరకు నిత్యం కృషి చేసే వ్యక్తినని తన ఆధ్వర్యంలో ఇలాంటి పొరపాటు జరగడం బాదేసిందన్నారు. రాష్ట్రంలో పారిశుద్ధ కార్మికుల కాళ్లు కడిగిన ఏకైక ఎమ్మెల్యే నేనేనని అలాంటి తన నోటి నుండి దళితులకు క్షమాపణ చెప్పాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామాల్లో దళిత గిరిజనులను వివక్ష గురి చేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు.

శుక్రవారం
20 - 06 - 2025

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక

# సంపాదకీయం


మొబైల్ యాప్‌లతో జ్ఞానార్జన

స్మార్ట్‌ఫోన్లు ఒకప్పుడు పుస్తకాలంత సర్వసాధారణంగా మారిన ఈ యుగంలో, మొబైల్ లైబ్రరీ యాప్‌లు ఒక శక్తివంతమైన మార్పుగా ఆవిర్భవించాయి. జ్ఞానసంపదను నేరుగా మన జేబుల్లోకి తీసుకొస్తున్నాయి. ఈ డిజిటల్ వేదికలు ఎప్పుడైనా, ఎక్కడైనా యాక్సెస్ చేయగలిగే సామర్థ్యంతో ఉన్నాయి. మనం సాహిత్యం, పరిశోధన లేదా ఏ ఇతర అభ్యాసంతో ఎలా సంబంధం కలిగి ఉంటామో అలాగే మార్చివేస్తున్నాయి. ఇకపై లైబ్రరీ అనే స్వరూపం, ఉనికి భౌతిక గోడలకు మాత్రమే పరిమితం కాకుండా, ఒక్క ట్యాప్‌తో ఎనలేని పుస్తకాలు, ఆడియో బుక్‌లు, అనేక విద్యా సంబంధిత వనరులను పాఠకులు అన్వేషించవచ్చు. ఈ సాంకేతికత, సాహిత్య సమ్మేళనం కేవలం సౌలభ్యం మాత్రమే కాదు. ఇది జ్ఞానానికి ప్రజాస్వామ్య యాక్సెస్‌ను ప్రోత్సహించే లక్షణం. జీవితకాల అభ్యాస సంస్కృతిని పెంపొందించే విప్లవం. మొబైల్ లైబ్రరీ యాప్‌ల ఆకర్షణ, వాటి అసమానమైన యాక్సెసిబిలిటీలో ఉంది. సాంప్రదాయ లైబ్రరీలు నిర్దిష్ట పని గంటలు, ప్రత్యేక స్థలాలలో పనిచేస్తాయి. కానీ ఈ యాప్‌లు 24/7 అందుబాటులో ఉంటాయి. బిజీగా ఉన్న ప్రొఫెషనల్స్, విద్యార్థులు, పరిశోధకులు, సాధారణ రీడర్స్ రాత్రి, పగలు సమయంలో చదివే వారి షెడ్యూళ్లకు అనుగుణంగా ఎప్పుడంటే అప్పుడు అందుబాటులో ఉంటాయి. రద్దీగా ఉన్న రైలులో ప్రయాణిస్తున్నా లేదా డాక్టర్ కార్యాలయంలో వేచి ఉన్నా, ఒక లైబ్రరీ యాప్ ఖాళీ క్షణాలను జ్ఞాన సమృద్ధి అవకాశాలుగా మార్చగలదు. ఉదాహరణకు, ఓవర్‌డ్రైవ్ అభివృద్ధి చేసిన 'లిబ్బీ యాప్', స్థానిక పబ్లిక్ లైబ్రరీ కార్డ్‌తో ఈ-బుక్‌లు, ఆడియోబుక్‌లను అరువుగా తీసుకోవడానికి అనుమతిస్తుంది. న్యూయార్క్‌లోని ఒక పాఠకుడు సబ్‌వేలో ప్రయాణిస్తూ 'చిమమండా ఎన్‌గోజీ అడిచీ' నవలను చదవగలడు, అదే సమయంలో భారతదేశంలోని గ్రామీణ ప్రాంతంలోని ఒక విద్యార్థి తన ఫోన్‌లో విద్యా జర్నల్‌లను యాక్సెస్ చేయగలడు. భౌగోళిక, ఆర్థిక అంతరాలను తగ్గిస్తూ సాధారణ సౌలభ్యానికి మించి, మొబైల్ లైబ్రరీ యాప్‌లు భౌతిక లైబ్రరీల సేకరణలకు సమానమైన, కొన్ని సార్లు వాటిని అధిగమించే విస్తృత వనరులను అందిస్తాయి.

'హూప్లా', 'స్క్రిబ్డ్' వంటి ప్లాట్ ఫారమ్‌లు బెస్ట్‌సెల్లర్‌లనుండి అస్పష్టమైన విద్యాగ్రంథాల వరకు 'కామిక్స్', 'షీట్ మ్యూజిక్', 'పాడ్‌కాస్ట్‌ల'తో సహా మిలియన్ల కొద్దీ శీర్షికలను అందిస్తాయి. ఈ వైవిధ్యం విభిన్న ఆసక్తులు, అభ్యాస శైలులను తీరుస్తుంది. సాధారణ పాఠకుల నుండి పరిశోధకుల వరకు అందరికీ విలువైనది ఏది కావాలో దానిని అడిగిందే తడవుగా 'అక్షయ పాత్ర లా అందిస్తుంది. ఉదాహరణకు చరిత్ర పరీక్షకు సిద్ధమవుతున్న ఒక ఉన్నత పాఠశాల విద్యార్థి జోస్టర్ యాప్ ద్వారా ప్రాథమిక మూల డాక్యుమెంట్‌లను డౌన్‌లోడ్ చేయగలడు. అదే సమయంలో ఒక తల్లిదండ్రులు లాంగ్ డ్రైవ్ సమయంలో తమ బిడ్డను అలరించడానికి 'లిబ్బీ'పై పిల్లల ఆడియోబుక్‌ను స్ట్రీమ్ చేయవచ్చు. అందుబాటులో ఉన్న కంటెంట్ విస్తృత సమగ్రతను ప్రోత్సహిస్తుంది. ఈ యాప్‌లను విద్య, వినోదానికి అనివార్య సాధనాలుగా మారుస్తుంది. అంతేకాకుండా మొబైల్ లైబ్రరీ యాప్‌లు భౌతిక పుస్తకాలు అందించలేని ఫీచర్ల ద్వారా చదివే అనుభవాన్ని మెరుగుపరుస్తాయి.

అనుకూలీకరించదగిన టెక్ట్ సైజులు, సర్దుబాటు చేయగల బ్యాక్‌గ్రౌండ్ రంగులు, అంతర్నిర్మిత నిఘంటువులు దృష్టి లోపం లేదా భాషా అడెక్కులు ఉన్న పాఠకులకు యాక్సెసిబిలిటీని ప్రోత్సహిస్తాయి. 'కిండిల్', 'గూగుల్ ప్లే బుక్స్' వంటి యాప్‌లు పాఠకుల అభిరుచులకు తగిన భాగాలను హైలైట్ చేయడానికి, నోట్స్ తీసుకోవడానికి, వారి పురోగతిని ఫోన్, ట్యాబ్ లేదా ఈ-రీడర్‌లలో సమకాలీకరించడానికి అనుమతిస్తాయి. సజావుగా చదివే అనుభవాన్ని సృష్టిస్తాయి. ఆడియోబుక్ ఫీచర్లు, 'వేరియబుల్ ప్లేబ్యాక్ స్పీడ్' (ఝుతీఱుఎశ్రీవ జూశ్రీఝుఎఝుషఎ ంజూవవస)ల వంటివి. వినియోగదారులు తమ సొంత వేగంతో కంటెంట్‌ను ఆస్వాదించడానికి అనుమతిస్తాయి. ఈ ఆవిష్కరణలు చదవడాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చడమే కాక, ఆధునిక వినియోగదారుల వేగవంతమైన, బహుళ-పనుల జీవనశైలిని కూడా సమన్వయం చేస్తాయి. అయితే, మొబైల్ లైబ్రరీ యాప్‌ల ఆవిర్భావం సవాళ్ల లేకుండా లేదు. డిజిటల్ డివైడ్‌లు ఇప్పటికీ ఉన్నాయి. చాలా మంది, ముఖ్యంగా సేవలు అందని ప్రాంతాలలో, నమ్మదగిన ఇంటర్నెట్ లేదా అనుకూల పరికరాలకు యాక్సెస్ లేకపోవడం ఒక సమస్య. అదనంగా, కొన్ని యాప్‌లు వినియోగదారు సమాచారాన్ని సేకరించడం వల్ల డేటా గోప్యత గురించి ఆందోళనలు ఉన్నాయి. ఈ సౌకర్యం కొన్ని సందర్భాలలో దుర్వినియోగం కావచ్చు. లైబ్రరీలు అలాగే యాప్ డెవలపర్‌లు సమాన యాక్సెస్‌ను ప్రోత్సహించడం, పారదర్శక గోప్యతా విధానాలను అమలు చేయడం ద్వారా ఈ సమస్యలను పరిష్కరించాలి. ఈ అడ్డంకులు ఉన్నప్పటికీ, మొబైల్ లైబ్రరీ యాప్‌లు సంఘాలను సాధికారపరచే సామర్థ్యం అసాధారణమైనది. 'వరల్డ్‌డర్' వంటి కార్యక్రమాలు, తక్కువ- ఆదాయ దేశాలలో పిల్లలకు ఉచిత ఈ-బుక్‌లను అందించడం ద్వారా, భౌతిక లైబ్రరీలు అరుదుగా ఉన్న ప్రాంతాలలో సాక్షరత, విద్యను పెంపొందించడం ద్వారా జీవితాలను మార్చగలవు. మొబైల్ లైబ్రరీ యాప్‌ల సాంస్కృతిక ప్రభావం వ్యక్తిగత పాఠకులను అధిగమిస్తుంది. జ్ఞానాన్ని సార్వత్రికంగా యాక్సెస్ చేయగలిగేలా చేయడం ద్వారా, ఈ యాప్‌లు విద్య, ప్రచురణలలో సాంప్రదాయ గేట్ కీపింగ్‌ను సవాలు చేస్తాయి. అవి అట్టడుగు స్వరాలను సాధికార పరుస్తాయి, స్వీయ-ప్రచురిత రచయితలకు, అలాగే ఓపెన్-యాక్సెస్ విద్యా రచనలకు వేదికలను అందిస్తాయి. ఇవి బుక్‌స్టోర్ షెల్ఫ్‌లకు ఎప్పటికీ చేరకపోవచ్చు. ఒక గ్రామంలోని రచయిత వాట్‌ప్యాడ్‌పై తమ కథను ప్రచురించి, ప్రపంచవ్యాప్త ప్రేక్షకులను చేరుకోవచ్చు, అదే సమయంలో ఒక పరిశోధకుడు రీసెర్చ్ గేట్‌పై తమ ఆవిష్కరణలను పంచుకోవడం ద్వారా అంతర్జాతీయ సహకారాన్ని ప్రేరేపించవచ్చు. కంటెంట్ సృష్టి, వినియోగం ఈ ప్రజాస్వామ్యీకరణ సాహిత్య దృశ్యాన్ని మార్చివేస్తోంది. మరింత సమగ్రమైన పరస్పర సంబంధిత ప్రపంచాన్ని పెంపొందిస్తోంది.

## దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలు



మనగళం శ్రీశైలం : లోకకల్యాణంకోసం దేవస్థానం ఈ రోజు (19.05.2025) ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకొని ఉన్న శ్రీ దత్తాత్రేయస్వామివారికి విశేషపూజలను నిర్వహించింది. ప్రతి గురువారం దేవస్థానసేవగా (సర్కారీసేవగా) ఈ కైంకర్యం జరిపించబడుతోంది. ఈ పూజాకార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహాగణపతిపూజను జరిపించబడింది. ఆ తరువాత దత్తాత్రేయస్వామివారికి పంచామృతాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి. లోకోద్ధరణకోసమై బ్రహ్మ,విష్ణు, మహేశ్వరులు ఒకే స్వరూపములో దత్తాత్రేయునిగా అవతరించారు. అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్ధుడు. కాగా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయుల వారికి ఎంతో దగ్గర సంబంధం ఉంది. ఆలయ ప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద దత్తాత్రేయులవారు తపస్సు చేశారని ప్రతీతి. అందుకే ఈ వృక్షానికి దత్తాత్రేయ వృక్షమని పేరు. కాగా దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు. వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది. కాగా శ్రీపాదవల్లభుడు తమ శిష్యులకు ఆయా తీర్థక్షేత్రాల మహిమావిశేషాలను పేర్కొనే సందర్భంలో కూడా శ్రీశైలాన్ని పలుసార్లు ప్రస్తావించారు. శ్రీపాదవల్లభుల జన్మ తరువాత మహారాష్ట్రలోని కరంజనగరములో నృసింహసరస్వతి స్వామిగా దత్తాత్రేయస్వామివారు జన్మించారు. వీరు ఒకసారి మహాశివరాత్రి రోజున శ్రీశైలమల్లికార్జునుని సేవించినట్లుగా కూడా గురుచరిత్ర చెబుతోంది. నృసింహసరస్వతి వారు తమ అవతార సమాప్తిని శ్రీశైలంలోని పాతాళగంగలోనే చేశారు. కలియుగ ప్రభావం రోజు రోజుకు ఎక్కువకావడముతో, నృసింహసరస్వతీస్వామి అదృశ్య రూపములో ఉండి తన భక్తులను రక్షించాలని నిర్ణయించారు. దాంతో భౌతికదేహాన్ని త్యజించేందుకు నలుగురు శిష్యులతో కలిసి శ్రీశైలానికి వచ్చారు. శ్రీశైలంలోని కదళీవనం దగ్గర తమ శిష్యులు చూస్తుండగానే నృసింహసరస్వతిస్వామివారు అరటి ఆకులతో చేసిన ఒక ఆసనంపై కూర్చొని, కృష్ణానదిలో ప్రవేశించి, కొంతదూరం ఆ అరటిఆకులపైనే పయనిస్తూ, అదృశ్యమైనట్లు గురుచరిత్ర చెబుతోంది.

## సాంస్కృతిక కార్యక్రమాలు



మనగళం శ్రీశైలం : దేవస్థానము నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా (నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా) ఈ రోజు (18.06.2025) శ్రీ రాగరమ్య కల్చరర్ ఆర్గనైజేషన్, హైదరాబాద్ వారిచే కూచిపూడి నృత్య కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఆలయ దక్షిణ మాడవీధిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ రోజు సాయంకాలం నుండి ఈ కూచిపూడి నృత్య కార్యక్రమం ఏర్పాటు చేయబడింది. ఈ కార్యక్రమములో శ్రీ విఘ్నంరాజం భజే, శివపాద మంజీరనాదం, శివతాండవం, భో..శంభో, జతిస్వరం తదితర గీతాలకు, అష్టకాలకు ప్రియదర్శిని, సృజన, సహస్ర, నక్షత్ర, కల్యాణి, ఆరాధ్య తదితరులు నృత్యప్రదర్శన చేయనున్నారు. కాగా ఈ నిత్య కళారాధనలో ప్రతిరోజూ హరికథ, బుర్రకథ, సంప్రదాయ నృత్యం, వాయిద్య సంగీతం, భక్తిరంజని లాంటి కార్యక్రమాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. శ్రీస్వామిఅమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్నీ పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా నిర్వహించబడుతున్నాయి. నిత్యకళారాధన కార్యక్రమాలు



## ప్రభుత్వ ఐ.టి.ఐ. శ్రీశైలం నందు రెండవ విడత అడ్మిషన్ కొరకు దరఖాస్తులు కోరడమైనది

మనగళం శ్రీశైలం : డైరెక్టర్, ఉపాధి కల్పన మరియు శిక్షణా శాఖ వారి ఆదేశాలమేరకు ప్రభుత్వ ఐటిఐ, శ్రీశైలం యందు అడ్మిషన్స్ కొరకు రెండవ విడత ద్వారా దరఖాస్తులు కోరడమైనది. దరఖాస్తు చేసుకొనుటకు చివరి తేదీ: 15.07.2025. దరఖాస్తు కొరకు ఆన్లైన్ నందు వెబ్ సైట్ ని సందర్శించండి లేదా ఐటిఐ, శ్రీశైలం వారిని సంప్రదించండి 2 సంవత్సరాలా కోర్సులు - ఫిట్టర్, టర్నర్, మెకానిక్ మోటార్ వెహికల్, ఎలక్ట్రిషియన్ మరియు ఒక్క సంవత్సర కోర్సులు మెకానిక్ డీజిల్, వెల్డర్ ట్రేడ్ ల నందు సీట్స్ కలవు. పదవ తరగతి ఉత్తీర్ణత పొందిన వారు అర్హులు మరియు వెల్డర్ ట్రేడ్ నందు చేరుటకు పదవ తరగతి ఫెయిల్ అయిన వారు కూడా అర్హులు. దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులు మీకు సమీపంలో ఉన్న ప్రభుత్వ ఐటిఐ వారిని సంప్రదించి తేదీ: 17.07.2025 మ.ఎ 01.00 గం లోపు సర్టిఫికెట్ వెరిఫికేషన్ చేయించుకోవలెను. సర్టిఫికెట్ వెరిఫికేషన్ చెపించుకున్న వారి పేరులు మాత్రమే మెరిట్ లిస్టు నందు నమోదు అవ్వబడును. రెండవ విడత అడ్మిషన్స్ కౌన్సెలింగ్ తేదీ 22.07.2025 న ప్రభుత్వ ఐ.టి.ఐ. శ్రీశైలం వారిచే నిర్వహించబడును. కావున, ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో ప్రభుత్వ ఐ.టి ఐ, శ్రీశైలం నందు కౌన్సిలింగ్ కు హాజరు కావలెను. మరిన్ని వివరములకు ఐటిఐ వారిని సంప్రదించండి : 9703395091, 9441181072, 9908993910,9963999323, 6281792551, 9440849850, 08524-286055(శీటట).

## డబ్బులు తీసుకొని బంకులు ఏటీఎం సెంటర్లు పెట్టిస్తున్న మున్సిపల్ అధికారులు



మన గళండోన్ డోన్ మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో సిపిఐ 16వ వార్డు కౌన్సిలర్ పి సుంకయ్య డోన్ పట్టణ ప్రజల సమస్యలు అలాగే మున్సిపల్ కార్మికుల సమస్యలు స్ట్రీట్ వండర్స్ అసంఘటితనంగా కార్మికుల సమస్యలు ఆటో కార్మికుల అడ్డాల సమస్యలు కౌన్సిల్లో మాట్లాడడం జరిగింది అలాగే డోన్ ప్రజలకు హిందూ స్మశాన వాటిక క్రిస్టియన్ స్మశాన వాటిక ముస్లిం స్మశాన వాటిక సంబంధించి చుట్టూ ప్రహరీ గోడ అంతక్రియలకు సంబంధించి సౌకర్యాలు షెడ్డు వాటరు ప్రజెంట్ గా పరిష్కారం చేసి భవిష్యత్తు అవసరాల అదృష్ట క్రిస్టియన్ హిందువు ముస్లిం స్మశాన వాటిక లకు ఐదు ఎకరాల చొప్పున ప్రభుత్వం సిద్ధపరచాలని కౌన్సిల్లో ఎమ్మార్వో గారికి విజ్ఞప్తి చేయడం జరిగింది

16వ వార్డులో గుత్తి రోడ్డు మసీద్ దగ్గర నుండి భగత్ సింగ్ విగ్రహం వరకు రోడ్ సైడ్ పెద్ద కాలువ నిర్మాణం వెంటనే చేపట్టాలని వార్డులో సిసి రోడ్లు కాలువలు ప్రజల ఇళ్లస్థలాల సమస్య పరిష్కారం చేయాలన్నారు క్రిస్టియన్స్ స్మశాన వాటిక ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన సైడ్ వాళు కూలిపోయి వీధుల్లో నుండి వచ్చిన మురుగునీరు క్రిస్టియన్ సమాధులకు పోతుందని వెంటనే సైడ్ వాల్ నిర్మాణం చేయాలని కౌన్సిల్లో ప్రస్తావించడం జరిగింది దీనికి వెంటనే చైర్మన్ కమిషనర్ స్పందించి పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు పట్టణంలో కూరగాయలు మార్కెట్ దగ్గర జాడీల ఫ్యాక్టరీ ముందు అనేక పెద్ద పెద్ద బంకులు ఏటీఎం పెద్ద బంకులు మున్సిపల్ కౌన్సిల్ తీర్మానం లేకుండా డోన్ మున్సిపల్ కమిషనర్ మరియు అధికారులు ఏకపక్షంగా పర్మిషన్ ఇచ్చి బంకులు వేయించారు. దీనిపైన డబ్బులు తీసుకుని బంకులు ఏటీఎం లు వేయించారని ప్రజలు చర్చించుకుంటున్నారని కౌన్సిల్లో సుంకయ్య ప్రస్తావించారు డోన్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న ప్రభాకర్ తో పాటు మరో ఐదు మంది విధి నిర్వహణలో మరణించారని వారి కుటుంబంలో వారికి ఉపాధి ఉద్యోగం కల్పించాలని కౌన్సిల్లో తీర్మానం చేసి ప్రభుత్వం దృష్టికి గత నాలుగు సంవత్సరాల నుండి కౌన్సిల్లో తీర్మానం చేసి పంపించిన పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని మున్సిపల్ అధికారులు కమిషనర్ సమాధానం చెప్పాలన్నారు ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న స్కిల్డ్ సెమిస్కిల్లుడు అన్ స్కిడ్ కార్మికులకు ప్రభుత్వ జీవోలో ప్రకారం వేతనాలు పెంచాలన్నారు డోన్ మున్సిపాలిటీలో పనిచేస్తున్న డైలీ వేజెస్ 20 మంది కార్మికులను యధావిధిగా కొనసాగించుటకు రాష్ట్ర ప్రభుత్వా అనుమతి తీసుకొని ఆప్కాస్ లోకి తీసుకోవాలని కోరారు పేరంటాలమ్మ గుడి దగ్గర పట్టాలు పొంది ఇంటి నిర్మాణం చేసుకుంటున్నాం వారికి ఆటంకాలు కలిగించకుండా పక్కా గృహాలు మంజూరు చేయాలని హౌసింగ్ అధికారు లను కోరారు

## ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలనుఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చిన ఎమ్మార్పీఎస్ నాయకులు



మన గళం కోడుమూరు: కోడుమూరు మండలంలో అన్ని గ్రామాల, డివిజన్లో ఎంఆర్పిఎస్ అనుబంధ సంఘాల, నూతన కమిటీల నిర్మాణం ఎమ్మార్పీఎస్ జెండా గద్దెల నిర్మాణం కై సమీక్ష సమావేశం వరప్ప కాంప్లెక్స్ నందు గురువారం నిర్వహించారు .జూలై 7వ తేదీన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ వేడుకలను గ్రామ గ్రామాన పెద్ద ఎత్తున నిర్వహించాలని దండోరా జెండాను ఆవిష్కరించి అన్ని కులాల పెద్దలను సత్కరించాలని నిర్ణయించారు. ఈ సమావేశానికి ఎంఎస్పీ సీనియర్ నాయకులు ఆంధ్రయ, కప్పట్రాళ్ల లక్ష్మణ్ ఆధ్వర్యంలో మండల సమావేశం జరిగింది. కోడుమూరు మాజీ మండల అధ్యక్షులు ఎస్. నాగేష్ మాదిగ సభాధ్యక్షత వహించారు కోడుమూరు మండలంలో జులై 7.న రిజర్వేషన్ పోరాట సమితి 31వ ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహించాలని వెల్లడించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథి దుమ్ము చిన్న మాదిగ వ్యవహరించారు. పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఆరోజు ఇన్ని రోజులు మన పోరాటానికి అండగా ఉండి నిలిచిన ప్రతి ఒక్క కులానికి మనం కృతజ్ఞతలు తెలియజేయాలని , ఆరోజు గ్రామ సర్పంచ్ ఆహ్వానించి వారందరికీ సన్మానం చేయాలని వారన్నారు గత 30 సంవత్సరాల నుండి కేవలం వర్గీకరణ కొరకే కాకుండా అనేకమైన పథకాల కొరకు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎన్నో ఉద్యమాలు చేసి ఆరోగ్యశ్రీ, వికలాంగుల పెన్షన్ పెంపు, వృద్ధాప్య, వితంతు పెన్షన్ పెంపు కొరకు ఉద్యమాలు చేసి సాధించి పెట్టిందన్నారు. ఈ కార్యక్రమంలో గోపి సుభాష్ చంద్రబోస్ రాజు సుంకన్న గోరంట్ల ఎన్నో వెంకటరాముడు డీలర్ ఏసన్న సూరి మోసే మహేష్ మద్దిలేటి పులకుర్తి ఇమ్మానియేలు సుధాకర్ ప్రకాష్ తదితరులు పాల




## రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలి

మన గళం : రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని, రక్తదానం చేసిన ప్రతి ఒక్కరు రియల్ హీరోలే అని డోన్ స్టేట్ బ్యాంకు మేనేజర్ హరికృష్ణ అన్నారు. గురువారం నాడు స్థానిక స్టేట్ బ్యాంకు కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ బ్యాంకు ప్రారంభమై 70 ఏళ్ళు పూర్తి చేసుకున్న సందర్భంగా సామాజిక బాధ్యతగా దేశ వ్యాప్తంగా 70000 వేల రక్త యూనిట్లను సేకరిస్తునట్లు తెలిపారు. అందులో భాగంగా డోన్ శాఖ ఆధ్వర్యంలో స్థానిక రైల్వే స్టేషన్ రోడ్డులో ఉన్న క్లబ్ హౌస్ లో నేడు మెగా స్వచ్ఛంద రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తున్నామని, ప్రతి ఒక్కరు రక్తదానం చేసి రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేయాలని కోరారు. రక్తదానం చేయడానికి ఆసక్తి కలవారు బ్రాంచ్ మేనేజర్ 9182082532, స్ఫూర్తి మధు 7989474725 నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

## సుంకాలు ఎక్కువ వసూలు చేసే వారి టెండర్ ను రద్దు చేయాలి సిపిఐ కౌన్సిలర్ సుంకయ్య

మన గళం డోన్ పట్టణంలోని మున్సిపల్ కార్యాలయం నందు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అధికారులు, మున్సిపల్ చైర్మన్ మున్సిపల్ వైస్ చైర్మన్, కౌన్సిలర్లు హాజరయ్యారు. 16వ వార్డుమున్సిపల్ కౌన్సిలర్ పీసుంకయ్య మాట్లాడుతూ ఫుట్ పాత్ పై పూల వ్యాపారస్తులు, పండ్ల వ్యాపార స్తులు, తోపుడుబండ్లపై వ్యాపారం నిర్వహించుకునే వారిపై సుంకాలు వసూలు చేసేవారు గెజిట్ నోటిఫికేషన్ కన్నా అదనంగా ఎక్కువవసూలు చేస్తున్నారని అదే విధంగా చికెన్ బంకులు మటన్ బంకులకు మరియు చేపల బంకులకు ఇంకా ఎక్కువ వసూలు చేస్తున్నారని మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో 16 వార్డు సిపిఐ కౌన్సిలర్ సుంకయ్య లేవనెత్తారు. కావున వెంటనే టెండర్ ను రద్దు చేయాలని కౌన్సిలర్ కోరారు.దీనిపై మున్సిపల్ కమిషనర్ గాని అధికారులు గానీ కౌన్సిలర్ కి సమాధానం చెప్పలేదు. కావున టెండర్ కోడ్ చేసిన వ్యక్తిపై కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తానని తెలిపారు.



## న్యాయం చేయాలి

మన గళం, ఆదోని : ఆదోని పట్టణంలో ఉన్న ఇన్స్టిట్యూట్ ఆఫ్ స్కూల్ ఎలాంటి అనుమతులు లేకుండా ముందే అడ్మిషన్ నిర్వహిస్తూ విద్యార్థులు తల్లిదండ్రులని మోసం చేస్తున్నఆర్.ఎస్.ఇనిస్ట్యూట్ ఆఫ్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని గురువారం ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ మౌర భరద్వాజ్ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు మాట్లాడుతూ నిన్నటి రోజున అధికారులు తనిఖీ కి వచ్చిన సందర్భంగా అప్పటికప్పుడే వేరే కళాశాల భవనాన్ని చూపించి అధికారులకి బురిడి కొట్టించారని, కావున విచారణ చేపట్టి యాజమాన్యంపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.




## ప్రజా సమస్యల పరిష్కార వేదిక లో పాల్గొన్న ఎమ్మెల్యే కోట్ల

మన గళం బేతంచర్ల డోన్ నియోజకవర్గం ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (గ్రీవెన్స్) కార్యక్రమంలో భాగంగా బేతంచర్ల పట్టణంలోని ఆర్ అండ్ బి అతిథి గృహంలో ప్రజల నుండి వినతిపత్రాలు స్వీకరించారు. ఈ సందర్భంగా, ప్రజలు నీటి సరఫరా, రోడ్లు, పింఛన్లు, విద్యుత్, ఆరోగ్య సదుపాయాలు వంటి ప్రధాన సమస్యలను ఎమ్మెల్యే కి వివరించారు. ఎమ్మెల్యే ప్రతి వినతిని శ్రద్ధగా పరిశీలించి, సంబంధిత శాఖాధికారులతో సమన్వయం చేసి తగిన చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. ప్రజా సంక్షేమమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ, అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని స్పష్టం చేశారు. ప్రజలు ఎప్పుడైనా తమ సమస్యలను తెలియజేయవచ్చని సూచిస్తూ, వాటి పరిష్కారానికి తగిన చర్యలు తీసుకుంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ



నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## బేతంచెర్లలో ఘనంగా రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు

మన గళం,బేతంచెర్ల : గురువారం డోన్ నియోజకవర్గంలో బేతంచెర్ల పట్టణంలో మిస్బా ఉదాశ్రమంలో బేతంచెర్ల మండల అధ్యక్షుడు ధోని రామాంజనేయులు అధ్యక్షతన జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిధి గా డోన్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి డాక్టర్ గార్లపాటి మద్దిలేటి స్వామి, డోన్ మండల అధ్యక్షుడు పఠాన్ మహబూబ్ హుస్సేన్ లు హాజరై వృద్ధుల మధ్య కేక్ కట్ చేసి,వృద్ధులకు బ్రెడ్లు పండ్లు బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2029లో దేశానికి కాబోయే ప్రధానమంత్రి రాహుల్ గాంధీ అని, నిన్నటి త్యాగాలకు వారసుడ ని,,రేపటి తరానికి మార్గదర్శకుల ని,భారతదేశాన్ని ప్రగతిశీల భవిష్యత్తు వైపు నడిపించగలిగే ఏకైక వ్యక్తి అని నవ యువ నాయకుడని దేశ ప్రజల తరపున ప్రశ్నించే ఏకైక గొంతుక అని లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఏ దేశంలో బడుగు బలహీనవర్గాలు మైనార్టీలు బాగుపడాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలని,రాహుల్ గాంధీ గారు మంచి విజన్ ఉన్న నాయకుడని ,యువతకు ఆదర్శం,నిరంతరం కాంగ్రెస్ పార్టీ కి ఆశకిరణం,ధృవ తార అని,రాహుల్ గాంధీ ని ప్రధానమంత్రి నీ చేసెంతవరకు వై యస్ షర్మిల రెడ్డి నేతృత్వం లో అహర్నిశలు పనిచేస్తామన్నారు. ఈ కార్యక్రమములో డోన్ నియోజకవర్గం ఇంచార్జి డాక్టర్ గార్లపాటి మద్దిలేటి స్వామి, కాంగ్రెస్ పార్టీ బేతంచెర్ల మండల అధ్యక్షుడు ధోని రామాంజనేయులు, డోన్ మండల అధ్యక్షులు పటాన్ మహబూబ్ బాషా,ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు ముర్షద్ పీర్ ఖాద్రి, ఐ ఎన్ టి యు సి కర్నూలు జిల్లా %ఠ% నంద్యాల జిల్లా ఉమ్మడి అధ్యక్షులు ఎమ్. సుంకన్న, నాయకులు రంగాపురం రామ్ మద్దయ్య,ఐ ఎన్ టి యు సి కర్నూలు జిల్లా ప్రధాన కార్యదర్శి కె. గోవిందు,ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ కర్నూలు జిల్లా సిటీ అధ్యక్షులు శేఖర్ నాయుడు,ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ పాణ్యం నియోజకవర్గం కల్లూరు మండల అధ్యక్షులు మోదిన్ భాష ,తదితరులు పాల్గొన్నారు.

## ఇంట్లో అందరి పిల్లలకూ 'తల్లికి వందనం' వర్తింపుతో తల్లిదండ్రుల్లో ఆనందోత్సాహం

- టీడీపీ ప్రభుత్వాలతోనే విద్యకు ప్రాధాన్యం
- టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్.ఎం.డి. ఫిరోజ్

మన గళం,గోస్పాడు : తల్లికి వందనం పథకం అమలుతో పేద విద్యార్థుల ఇళ్లలో ఆనందం వ్యక్తమవుతోందని నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ తెలిపారు. ఈ సందర్భంగా గోస్పాడు మండలం జూలేపల్లి గ్రామం నందు థాంక్యూ సీఎం సార్ అంటూ సీఎం చంద్రబాబు నాయుడు , మంత్రులు నారా లోకేష్ , ఎన్ఎండి ఫరూక్ ల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు . అనంతరం తల్లి అకౌంట్లో పడిన 13 వేల రూపాయల డబ్బులను తల్లిదండ్రులకు స్వయంగా ఫిరోజ్ అందజేశారు. ఈ సందర్భంగా ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చడంతో, జగన్ రెడ్డి, ఆయన పార్టీ నాయకులకే ఓర్వలేకపోతున్నారని మండిపడ్డారు. సూపర్ సిక్స్ పథకాల అమలులో భాగంగా ముఖ్యమైన తల్లికి వందనం పథకాన్ని సీఎం చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందన్నారు . ముందుగానే చెప్పిన విధంగా పాఠశాలలు ప్రారంభం రోజున ఈ పథకానికి సీఎం చంద్రబాబునాయుడు శ్రీకారం చుట్టారన్నారు. ఇంట్లో ఎంతమంది పిల్లలుంటే అంతమందికి ఈ పథకం వర్తింపజేశామన్నారు. ఒక్కో విద్యార్థికి రూ.13 వేల చొప్పున రూ.8,745 కోట్లను నేరుగా వారి తల్లుల ఖాతాలో జమచేశామన్నారు. మిగిలిన రూ.2 వేలు చొప్పున రూ. రూ.1,346 కోట్లను పాఠశాలల అభివృద్ధికి కేటాయించామన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్న ఇచ్చిన మాటకు కట్టుబడుతూ, సీఎం చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేశ్ తల్లికి వందనం పథకాన్ని అమలు చేశారని ఎన్ఎండి ఫిరోజ్ వెల్లడించారు. ఒకరుంటే రూ.13 వేలు, ఇద్దరుంటే రూ.26 వేలు, ముగ్గురుంటే రూ.39 వేలు, నలుగురుంటే రూ.52 వేలు, అయిదుగురుంటే రూ.65 వేలు తల్లుల ఖాతాలో జమ చేశామన్నారు. ఇంట్లో ఎంతమంది విద్యార్థులుంటే వారందరికీ తల్లికి వందనం పథకం కింద డబ్బులు జమ కావడంతో తల్లిదండ్రులు ఆనందం వ్యక్తంచేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా సీఎం నారా చంద్రబాబు నాయుడు కు, మంత్రులు నారా లోకేశ్ ,



ఎన్ఎండి ఫరూక్ కు ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు . అనంతరం జూలేపల్లె గ్రామంలో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను సందర్శించి అక్కడ చదివే విద్యార్థిని విద్యార్థులకు సర్వేపల్లి రాధాకృష్ణన్ విద్యార్థి మిత్ర బ్యాగ్ లను అందజేయడం జరిగింది .ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి సలిపెల ఓబుల్ రెడ్డి , గోస్పాడు మండల కన్వీనర్ తులసీశ్వర్ రెడ్డి , భాస్కర్ రెడ్డి , జి మనోహర్ రెడ్డి ,ఎం.సుబ్బారావు రెడ్డి , రవి , మహేష్ , ఫరూక్ హుస్సేన్ , మనోహర్ , సుబ్బయ్య మరియు గోస్పాడు మండల టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

## సమస్యల కు నిలయంగా మారిన చిలకలదోన ఎస్సీ కాలనీ ఎంపీపీ పాఠశాల



మన గళం,మంత్రాలయం : కర్నూలు జిల్లా మంత్రాలయం మండలం కేంద్రంలో చిలకల డోనా గ్రామం నందు ఎస్సీ కాలనీ ప్రాథమిక పాఠశాల సమస్యలు నిలయంగా మారడం జరిగిందని ఆర్ యు ఎస్ ఎఫ్ రాష్ట్ర కార్యదర్శి రఘునాథ్ ఆర్ పి యస్ ఫ్ రాష్ట్ర కార్యదర్శి ఆఫ్రిది మాట్లాడుతూ ఈరోజు ఈ చిలకళడొనా గ్రామ ప్రజలు ఇచ్చిన సమాచారం మేరకు ఎస్సీ కాలనీ ఎంపీపీ ఎస్ పాఠశాలను సందర్శిచి కొత్తగా వచ్చినటువంటి హెచ్ఎం మేడం గారిని అక్కడ ఉన్నటువంటి సమస్యలను అడిగి తెలుసుకోవడం జరిగింది మేము విచారణ చేసుకోగా అక్కడ ఉన్నటువంటి సమస్యలు విద్యార్థులను మరుగుదః డ్లు ఉన్న కూడా విద్యార్థులుముళ్ళ కంపల్ లోకి పంపించడం దారుణమని విద్యార్థులు ముండ్ల కంపల్లోకి వెళ్లడం వలన వారికి విషకరమైనటువంటి వారికి హాని తల పెడితే దానికి బాధ్యులు ఎవరని వారు హెచ్ఎం ను ప్రశ్నించారు గతంలో ఉన్నటువంటి హెచ్ఎం గారికి చెప్పినా కూడా వారు పట్టించుకోకపోవడం జరిగిందని మీరైనా పట్టించుకోని విద్యార్థుల బాగోగులు చూడాలని హెచ్చరించడం జరిగింది అదేవిధంగా అక్కడ పనిచేస్తున్నటువంటి వంట ఏజెన్సీలు ప్రభుత్వం చెప్పినటువంటి నియమ నిబంధనల కు విరుద్ధంగా కట్టెలతో వంట చేయడం జరుగుతుంది కట్టెలతో వంట చేయడం వలన పక్కనే ఉన్నటువంటి విద్యార్థులకు పొగ తగలడంతో వారు అనారోగ్యానికి గురి కావడం జరుగుతుందని అదేవిధంగా వంట ఏజెన్సీ ఆన్లైన్లో ఎవరైతే పేర్లు ఉన్నాయో వారు మాత్రమే వంట ఉండడానికి అర్హులు కానీ దీనికి భిన్నంగా ఎంఈఓ హెచ్ఎం పరిగణలోకి తీసుకొని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మరియుపాఠశాల పరిసర ప్రాంతాల్లో ఉన్నటువంటి ముళ్ళకంపలను తొలగించాలని వారు కోరారు లేనిపక్షంలో మరిన్ని ఉద్యమాలకు దారి తీస్తామని వారు హెచ్చరించారు.

## ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులపై దాడి చేసిన పోలీసులపై చర్యలు తీసుకోవాలి ఏఐఎస్ఎఫ్ డిమాండ్

మన గళం కోడుమూరు: కర్నూలు జిల్లా కోడుమూరు పట్టణంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీ అరికట్టాలని ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విజయవాడలో ఉన్నటువంటి శ్రీ చైతన్య కళాశాల వద్ద శాంతియుతంగా ఆందోళన చేస్తున్న ఏఐఎస్ఎఫ్ నాయకుల పైన దాడి చేసిన పోలీసులు అధికారులను సస్పెండ్ చేయాలి, కార్పొరేట్ విద్యాసంస్థల ఫీజుల దోపిడీని అరికట్టాలని గురువారం కోడుమూరు పట్టణంలో ఉన్న ఏఐటీయూసీ ఆఫీస్ లో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ కోడుమూరు మండల అధ్యక్ష, కార్యదర్శి వీరేంద్ర ఎస్. అల్తాఫ్ బాషా, మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా విద్య మాఫియా, ఫీజుల దోపిడీ, పుస్తకాల వ్యాపారం అరికట్టాలని విజయవాడ పట్టణంలో శాంతియుతంగా ఆందోళన చేస్తున్న ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకత్వం పైన పోలీసులు దాడి చేయడానికి ఖండిస్తూ విద్యార్థి నాయకుల పై దాడి చేసిన పోలీసులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఫీజుల దోపిడీని అరికట్టమని అడిగితే విద్యార్థి సంఘ నాయకుల పైన దాడులు చేయడం సిగ్గుచేటని మండిపడ్డారు. రాష్ట్ర వ్యాప్తంగా కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యలో దాదాపు 95% పైగా అధికారంలో ఉన్నటువంటి ప్రజా ప్రతినిధులువే ఉన్నాయి. ఇంకా




ప్రభుత్వ విద్యా సంస్థలు ఎక్కడ అభివృద్ధి చేస్తారని ప్రశ్నించారు. కార్పొరేట్ విద్యాసంస్థల్లో రాష్ట్ర ప్రభుత్వం ఫీజు నియంత్ర చట్టం ప్రకారం గ్రామీణ ప్రాంతాల్లో, పట్టణ ప్రాంతాల్లో ఎంత ఫీజు ఉండాలి దాని ప్రకారమే వసూలు చేసే విధంగా రాష్ట్ర విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు, రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి కార్పొరేట్ విద్యాసంస్థలు టిడిపి కబంధహస్తాల్లో ఉన్నాయన్నారు, విజయవాడ లో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులపై దాడి చేసిన ఎస్ఐ శంకర్, కానిస్టేబుల్ వీరు లను తక్షణమే సస్పెండ్ చేయాలని ఆల్ ఇండియన్ స్టూడెంట్ ఫెడరేషన్ గా డిమాండ్ చేశారు, లేనియెడల పెద్ద ఎత్తున ఆందోళనను చేస్తామని ఈ సందర్భంగా హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాగేష్, రాజు తదితరలు పాల్గొన్నారు

## ఇకపై 15 రోజుల్లోనే ఓటరు కార్డు జారీ




మన గళం,ఢిల్లీ : కేంద్ర ఎన్నికల సంఘం ఓటరు కార్డులకు సంబంధించి బుధవారం కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై 15 రోజుల్లోనే ఓటరు కార్డు జారీ చేసేలా నిబంధనల్లో మార్పులు చేసినట్లు ఎన్నికల సంఘం వెల్లడించింది. ఈ నిర్ణయంతో ప్రజలు ఓటర్ కార్డు తీసుకోవడం సులభతరం అవుతోంది. కొత్త ఓటరు దరఖాస్తులతో పాటు ఉన్న పాత వాటిలో మార్పులు కూడా ఓటర్ల జాబితా పూర్తయిన 15 రోజుల్లోనే ఇస్తామని తెలిపింది. దీని కోసమే తమ ఐటీ మాడ్యూల్‌లో కీలక మార్పులు చేశామని పేర్కొంది.

# గుడిసె కృష్ణమ్మను టిడిపి నుండి సస్పెండ్ చేయాలి

**– నేడు జరగబోయే ర్యాలీని దళిత , గిరిజనలు జయప్రదం చేయాలి – ధనాపురం వివక్ష ఘటనపై దళిత గిరిజన సంఘాలు పిలుపు**



మన గళం,ఆదోని : ఆదోని మండలం ధనాపురం గ్రామంలో ఈనెల 16వ తేదీన ఎమ్మెల్యే పార్థసారథి నిర్వహించిన ప్రజల కోసం పార్థసారధి కార్యక్రమంలో భాగంగా ప్రజా సమస్యలు తెలుసుకున్న అనంతరం గ్రామ దేవాలయం దగ్గర ప్రజల ఉద్దేశించి ప్రసంగించే సందర్భంలో గ్రామ సర్పంచ్ చంద్రశేఖర్ కు జరిగిన అవమానంపై స్పందించారు దళిత, గిరిజన సంఘాల నాయకులు. నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాయలసీమ ఇన్చార్జ్ మోపిరి సూర్య ఎరుకల మాట్లాడుతూ... గుడిసె కృష్ణమ్మను టిడిపి పార్టీ నుండి తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. ఆదోని ఎమ్మెల్యే ముందు టిడిపి నాయకురాలు గుడిసె కృష్ణమ్మ దళితులకు చేసిన అవమానం క్షమించరానిదని ఇందుకు బాధ్యతగా టిడిపి అధిష్టానం వెంటనే గుడిసె కృష్ణమ్మ ప్రాథమిక సభ్యత్వాన్ని రద్దు చేయాలన్నారు. భవిష్యత్తులో నాయకులు దళిత గిరిజనులకు అవమానం గురి చేస్తే సహించేది లేదన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే నేడు కఠినమైన చర్యలు కచ్చితంగా తీసుకోవాలన్నారు. ఈ ఘటనకు నిరసనగా శుక్రవారం ఉదయం ఆదోని మున్సిపల్ గ్రౌండ్ నుండి అంబేద్కర్ విగ్రహం మీదుగా ఆదోని సబ్ కలెక్టర్ కార్యాలయానికి ర్యాలీ నిర్వహించి అనంతరం ఆదోని సబ్ కలెక్టర్ కు వినతిపత్రం అందిస్తామని అనంతరం ఇస్వి పోలీస్ స్టేషన్ నందు జరిగిన ఘటనపై ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని దళిత గిరిజన ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ దళిత సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మైక్రోసాఫ్ట్‌లో ఉద్యోగాల కోతలు... వేలాది మందిపై ప్రభావం..!




మన గళం, ప్రముఖ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ ఇప్పటికే వేలాది మంది ఉద్యోగులను తొలగించిన విషయం తెలిసిందే. తాజాగా మరో రౌండ్ లేఆఫ్స్‌కు సిద్ధమైనట్లు తెలుస్తోంది. ఆర్థిక అస్థిరత, పెరుగుతున్న కృత్రిమ మేధ (ఏఐ) వినియోగం వల్ల టెక్ ఇండస్ట్రీలో ఉద్యోగాల కోతలు కొనసాగుతున్నాయి. మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్ లాంటి దిగ్గజ కంపెనీలు వందల మంది ఉద్యోగులను ఇంటికి పంపాయి. ఈ సంవత్సరంలో ఇప్పటివరకు 130 కంపెనీలు కలిసి 61 వేల మంది ఉద్యోగులను తొలగించాయి. ఇక ప్రముఖ టెక్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ ఇప్పటికే వేలాది మంది ఉద్యోగులను తొలగించిన విషయం తెలిసిందే. తాజాగా మరో రౌండ్ లేఆఫ్స్‌కు సిద్ధమైనట్లు తెలుస్తోంది. 2025 ఆర్థిక సంవత్సరం ముగింపు దశకు చేరుకుంటున్న తరుణంలో మైక్రోసాఫ్ట్ మరోసారి ఉద్యోగుల కోతకు సిద్ధమైనట్లు బ్లూమ్‌బర్గ్ నివేదించింది. కంపెనీ పునర్నిర్మాణంలో భాగంగా వేలాది మందిపై వేటు వేయనున్నట్లు తెలిపింది. తాజా రౌండ్ సేల్స్ విభాగంలో ఉండనున్నట్లు సంస్థ అధికారులను ఊటంకిస్తూ బ్లూమ్‌బర్గ్ వెల్లడించింది. అయితే, ఈ లేఆఫ్స్‌పై మైక్రోసాఫ్ట్ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటనా వెలువడలేదు. కాగా, మైక్రోసాఫ్ట్ ఈ ఏడాది మే నెల మధ్యలో వేలాది మంది ఉద్యోగులను తొలగించిన విషయం తెలిసిందే. తమ సిబ్బందిలో మూడు శాతం మందికి లేఆఫ్‌లు ఇచ్చింది. అంటే దాదాపు 6వేల మందిని తొలగించింది. 2023లో 10 వేలమందికి ఉద్వాసన పలికిన అనంతరం ఇదే రెండో అతిపెద్ద తొలగింపు. మేనేజ్‌మెంట్ స్థాయిలను తగ్గించడం, సంస్థ కార్యకలాపాలను క్రమబద్ధీకరించడమే ముఖ్య లక్ష్యమని సంస్థ ప్రతినిధి ఒకరు చెప్పారు. ఇక ఈ ఏడాది జనవరిలో కూడా పనితీరు ఆధారంగా కొంతమందిని సంస్థ తొలగించిన విషయం తెలిసిందే. ఈనెల ఆరంభంలో కూడా పలువురిపై సంస్థ వేటు వేసింది. డైనమిక్ మార్కెట్‌లో పోటీదారుగా నిలవడానికి, కంపెనీ పునర్ నిర్మాణ లక్ష్యాన్ని చేరుకోవడానికి కోతలు తప్పడం లేదని మైక్రోసాఫ్ట్ పేర్కొంది. 'మార్కెట్‌లో పైచేయి సాధించేలా సంస్థను ఉత్తమంగా ఉంచేందుకు అవసరమైన సంస్థాగత మార్పులను అమలు చేస్తున్నాం' అని మైక్రోసాఫ్ట్ తెలిపింది.

# పాన్ కార్డు ఉన్నవారికి అలర్ట్..




మన గళం, : పన్ను ఎగవేతను ఆపడం, వ్యవస్థలో పారదర్శకతను తీసుకురావడం కోసం అదాయపు పన్ను శాఖ కఠిన నిర్ణయాలు తీసుకుటోంది. మీ పాన్ కార్డు ఆధార్ తో లింక్ చేయకుండా దాన్ని ఉపయోగిస్తున్నట్టయితే.. మీరు అనేక ముఖ్యమైన ఆర్థిక లావాదేవీలపై జరిమానా చెల్లించాల్సి రావచ్చు. వీటిలో బ్యాంకు ఖాతాను తెరవడం, బ్యాంకింగ్ వ్యవహారాలు నిర్వహించడం, మ్యూచువల్ ఫండ్స్, స్టాక్ మార్కెట్లో పెట్టుబడి పెట్టడం, ఆస్తిని కొనుగోలు చేయడం, రుణం కోసం దరఖాస్తు చేసుకోవడం, ఆదాయపు పన్ను రిటర్న్‌లను దాఖలు చేయడం వంటి సందర్భాల్లో మీకు భారీ ఫైన్ పడే అవకాశం ఉంది. ఈ అన్ని సందర్భాల్లో నిష్క్రియాత్మక పాన్‌ను ఉపయోగిస్తే, ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 272%దీ% కింద ప్రతి లావాదేవీకి రూ. 10వేల వరకు జరిమానా విధించవచ్చు. ప్రభుత్వం ఇప్పటికే ఆధార్‌తో పాన్‌ను లింక్ చేయడం తప్పనిసరి చేసింది. నిర్ణీత గడువులోపు ఇది చేయకపోతే ఆ పాన్ కార్డు చెల్లుబాటు కాదు. దీనివల్ల ఎలాంటి ఆర్థిక లావాదేవీలు నిర్వహించలేరు. అలాగే, ఒకటి కంటే ఎక్కువ పాన్ కార్డులు ఉన్నవారిపై కూడా ఆదాయ పన్నుశాఖ నిఘా ఉంచింది. చెల్లుబాటు లేని పాన్‌లను ఉపయోగించి చేసిన లావాదేవీలను తక్షణమే గుర్తించడానికి ఆదాయపు పన్ను శాఖ ఇప్పుడు %ూ×%, డేటా విశ్లేషణలను ఉపయోగించడం ప్రారంభించింది. ఇది మోసగాళ్లను గుర్తించడమే కాకుండా, తప్పుడు ఆదాయపు పన్ను రిటర్న్‌లు, నకిలీ రీఫండ్ క్లెయిమ్‌లు, పెద్ద లావాదేవీలను కూడా నివారిస్తుంది. ఇంకా పాన్‌ను ఆధార్‌తో లింక్ చేయని వారు వెంటనే దీన్ని చేయాలి. ఆదాయపు పన్ను శాఖ ఇ-ఫైలింగ్ వెబ్‌సైట్ ద్వారా దీన్ని ఆన్‌లైన్‌లో చేయవచ్చు. ఇది చేయకపోతే, పాన్‌ను సస్పెండ్ చేయవచ్చు. బ్యాంక్, డీమ్యాట్ ఖాతాలను స్తంభింపజేయవచ్చు. అలాగే పన్ను రిటర్న్‌లను దాఖలు చేయడం కూడా సాధ్యం కాదు.

# కాళ్లు.. చేతులు తిమ్మిర్లు వస్తున్నాయా!



మన గళం, సాధారణంగా కొన్ని సందర్భాలలో మనకి కాళ్లు చేతులు వంటివి తిమ్మిర్లు కనిపిస్తూ ఉంటాయి.. కొంచెం లేచి అటు ఇటు నడిస్తే సరిపోతుందని నడుస్తూ ఉంటారు.. అయితే ఇలా జరగడానికి ముఖ్య కారణం కండరాలలో రక్తప్రసారం జరగకుండా పోవడమే అన్నట్లుగా తెలుస్తోంది. కానీ ఇది ఎక్కువగా ఉంటే మాత్రం వైద్యులను సంప్రదించాల్సిందే అంటూ పలువురు నిపుణులు తెలియజేస్తున్నారు. ఇలాంటి తిమ్మిర్లు దాదాపుగా ప్రతి 10 మందిలో 6 మందికి వస్తూ ఉంటుందని వైద్యులు తెలియజేస్తున్నారు. కొంతమందికి నిద్రిస్తున్న సమయంలో మరి కొంతమందికి కూర్చున్నప్పుడు ఇలా ఏదో ఒక పరిస్థితులలో వస్తుందని తెలుపుతున్నారు. రాత్రి సమయాలలో ఒకవేళ ఇలాంటి తిమ్మిర్లు వస్తే కచ్చితంగా అందుకు కారణం విటమిన్ దీ-12 లోపమేనట.. ఈ లోపం ఎక్కువగా పెరిగితే కాళ్ల నొప్పులు వస్తాయని తెలుపుతున్నారు వైద్యులు. బి12 అన్నా కూడా ఒక రకమైన బాక్టీరియానేట.. ఇది మన శరీరంలోను సాధారణంగా వృద్ధి చెందుతూ ఉంటుంది. దీనిలోపం తలెత్తినప్పుడే మోకాలు కూడా తరచూ నొప్పిస్తూ ఉంటాయి. ఒకవేళ బి12 విటమిన్ లోపించినట్లు అయితే రోజుకి రెండు గ్రాముల చొప్పున బి12 పోషకాలను తీసుకోవడం వల్ల శరీరం క్రమంగా బలపడుతుంది.ఒకవేళ ఈ లోపం ఎక్కువగా వస్తే రుచి వాసన వంటివి కోల్పోతారు. అలాగే రాబోయే రోజుల్లో జ్ఞాపకశక్తి కూడా కోల్పోయే అవకాశం ఉంటుంది. మాంసాహారంలో విటమిన్ బి12 పుష్కలంగా ఉంటుందట. ముఖ్యంగా మేక, గొర్రెలలో ఎక్కువ శాతం ఉంటుందని వైద్యులు తెలుపుతున్నారు.

# చీటికి మాటికి కోపం వస్తుందా..



మన గళం, కోపం రావడం అనేది సహజం. చాలా మందికి కోపం అనేది వస్తుంటుంది. కానీ కొంత మందికి మాత్రం ఊరికూరికే, చీటికి మాటికి కోపం వస్తుంది. అయితే ఇలా పదే పదే కోపం రావడం ఆరోగ్యానికి మంచిది కాదు అంటున్నారు నిపుణులు.తరచూ కోపం తెచ్చుకోవడం వలన అనేక అనారోగ్య సమస్యలు చుట్టుముడుతాయంట. అంతే కాకుండా కోపం కొన్ని సార్లు ప్రాణాలను కూడా తీసే అవకాశం ఉంటుందంటున్నారు నిపుణులు. అయితే తాజాగా కొలంబియా యూనివర్సిటీ ఇర్వింగ్ మెడికల్ సెంటర్, యేల్ స్కూల్ ఆఫ్ మెడిసిన్, న్యూయార్క్ లోని సెయింట్ జాన్స్ యూనివర్సిటీ, మరికొన్ని ఇతర సంస్థలతో కలిసి చేసిన ఓ అధ్యయనంలో షాకింగ్ విషయాలు వెల్లడి అయ్యాయంట. పదే పదే కోపం రావడం గుండెపోటుకు కారణం అవుతుందని, ఒక్కోసారి చనిపోయే ఛాన్స్ కూడా ఉందని తేలిందంట. వారు బాధ, ఆందోళన, ఒత్తిడి, కోపంతో ఉన్న 280 మంది సభ్యులను పరిశోధన చేయగా, వారిలో కోపంతో ఉన్న గ్రూప్ సభ్యుల రక్త నాళాలు విస్తరించే సామర్థ్యం చాలా తగ్గిందని, కొన్ని నిమిషాల పాటు కోపంగా ఉండటం వలన గుండెపోటు పెరుగుతుందని అలాగే భావోద్వేగాలు గుండెను ప్రభావితం చేస్తున్నట్లు వారు తెలుసుకున్నారు. అతిగా కోపం తెచ్చుకోవడం వలన గుండెపోటు వస్తుందని, మరీ ముఖ్యంగా ఆరోగ్యం సరిగా లేని వారిలో తీవ్రమైన భావోద్వేగాలు మరిన్ని గుండె సమస్యలకు కారణం ఛాన్స్ ఉందని పరిశోధకులు తెలిపారు. ఈ సమస్య ఒక వేళ ఎక్కువైతే మనిషి ప్రాణాలు కోల్పోయే ఛాన్స్ కూడా ఉదంటున్నారు నిపుణులు.

# ఒలిచిన వెల్లుల్లిని ఫ్రిజ్‌లో పెడుతున్నారా..

మన గళం, :వంటలకు రుచి రావాలంటే అందులో కావలసిన అన్ని ఇంగ్రిడియన్స్ వేయాల్సిందే. ఇక భారతీయ వంటకాల్లో రుచికోసం ఉల్లితో పాటు వెల్లుల్లిని కూడా తెగ వాడేస్తూ ఉంటారు.వీటిని వేయడం ద్వారా వంటల రుచి అద్భుతంగా ఉంటుంది. అంతేకాదు ఆయుర్వేదంలో వెల్లుల్లిని అనేక వ్యాధుల నివారణకు కూడా ఉపయోగిస్తారు. రుచి, ఆరోగ్యం దృష్ట్యా ప్రతి ఇంట్లోనూ వెల్లుల్లిని వాడుతుంటారు. అయితే వెల్లుల్లి పొట్టు తీయడానికి ఎక్కువ సమయం పడుతుంది. అయితే చాలామంది వారు ఖాళీగా ఉన్న సమయంలో వెల్లుల్లిని శుభ్రం చేసి వాటిని రిఫ్రిజిరేటర్‌లో నిల్వ చేస్తారు. కానీ వెల్లుల్లిని నిల్వ చేయడానికి ఇది సరైన మార్గం కాదంటున్నారు పోషకాహార నిపుణులు. ఒలిచిన వెల్లుల్లిని రిఫ్రిజిరేటర్‌లో ఉంచడం వల్ల ఫంగస్, అచ్చు పేరుకుపోవచ్చని చెబుతున్నారు. అలాంటి వాటిని తినడం ద్వారా అనారోగ్యం పాలవుతారు చెబుతున్నారు. మీరు కూడా తొక్క తీసిన వెల్లుల్లిని తరచుగా ఫ్రిజ్‌లో ఉంచితే, దాని వల్ల ఏమి జరుగుతుందో తెలుసుకోండి.



రిఫ్రిజిరేటర్‌లో వెల్లుల్లిని నిల్వ చేయడానికి ఒక మార్గం కూడా ఉంది. మీరు గాలి చొరబడని కంటైనర్‌లో నిల్వ చేయకపోతే, అది త్వరగా చెడిపోయే అవకాశం పెరుగుతుంది. కొన్నిసార్లు రిఫ్రిజిరేటర్‌లో తేమ పెరుగుతుంది. దీనిద్వారా వెల్లుల్లికి అచ్చు, ఫంగస్ పెరిగేందుకు అవకాశాలు ఎక్కువని చెబుతారు. మనం రిఫ్రిజిరేటర్ డోర్‌ను పదే పదే తెరిచి మూసేస్తూ ఉంటాం. అలాంటప్పుడు లోపల ఉష్ణోగ్రతలో హెచ్చుతగ్గులు వస్తాయి. దీంతో వెల్లుల్లిలో శిలీంధ్రాలు పెరిగే అవకాశం పెరుగుతుంది. మీరు వెల్లుల్లిని శుభ్రంగా ఒలిచినా, మీరు దానిని శుభ్రంగా లేని లేదా ఇప్పటికే ఏదైనా ఉంచిన కంటైనర్‌లో నిల్వ చేసినట్లయితే ఫంగస్ వచ్చే అవకాశాలు ఎక్కువ అంటున్నారు. వెల్లుల్లి ఒలిచిన తర్వాత, దానిలోని ఆక్సీకరణ ప్రక్రియ వేగవంతం అవుతుంది. దీని వల్ల ఒలిచిన వెల్లుల్లి క్రమంగా నల్లగా మారి కొద్ది రోజుల్లోనే పాడైపోతుంది. పోషకాహార నిపుణుల అభిప్రాయం ప్రకారం ఎల్లప్పుడూ తాజా, ఒలిచిన వెల్లుల్లిని మాత్రమే ఉపయోగించాలి.

మా కలం.. మీ గళం..
మన గళం
దిన పత్రిక



# స్టార్ నటి కీర్తి సురేష్ ప్రధాన పాత్రలో 'ఉప్పు కప్పురంబు'





మన గళం, స్టార్ నటి కీర్తి సురేష్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ఉప్పు కప్పురంబు'. ఐవీ శశి దర్శకత్వంలో రూపొందిన ఈ సెటైరికల్ కామెడీ డ్రామాను రాధికా ఎల్ నిర్మించారు. స్టార్ నటి కీర్తి సురేష్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం 'ఉప్పు కప్పురంబు'. ఐవీ శశి దర్శకత్వంలో రూపొందిన ఈ సెటైరికల్ కామెడీ డ్రామాను రాధికా ఎల్ నిర్మించారు. యువ నటుడు సుహాస్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ చిత్రం అమెజాన్ ప్రైమ్ వీడియోలో జులై 4 నుంచి తెలుగుతో పాటు తమిళం, కన్నడ, మలయాళం, హిందీ భాషల్లో నేరుగా స్ట్రీమింగ్ కానుంది.ఈ సందర్భంగా ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ట్రైలర్ చూస్తుంటే.. నాన్న చనిపోవడంతో గ్రామ పెద్దగా అధికారం చేపడుతుంది అమాయకురాలైన కీర్తి సురేష్. ఈ క్రమంలోనే ఆ గ్రామానికి ఒక వింత సంక్షోభం వస్తుంది. ఊరిలో ఉన్న స్మశానంలో జనాలు చనిపోయి హౌజ్‌ఫుల్‌గా మారుతుంది. దీంతో ఇంకా నలుగురు చనిపోయి పూడ్చి పెట్టేంతా స్థలం మాత్రమే మిగిలిఉంటుంది. అయితే ఈ సమస్యను గ్రామస్థులు ఎలా పరిష్కరించుకున్నారు అనేది ఈ సినిమా కథ. వసంత్ మురళీకృష్ణ మళింగంటి ఈ సినిమాకు కథను అందించారు.




# 'కుబేర' టికెట్ ధరల పెంపు

మన గళం, శేఖర్ కమ్ముల దర్శకత్వంలో వస్తున్న తాజా చిత్రం కుబేర. తమిళ నటుడు ధనుష్, టాలీవుడ్ నటుడు నాగార్జున, రష్మిక మందన్నా ఈ సినిమాలో ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. పాన్ ఇండియా వైడ్‌గా ఈ చిత్రం జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సినిమా టికెట్ ధరల పెంపునకు అనుమతి ఇచ్చింది. మల్టీప్లెక్స్, సింగిల్ స్క్రీన్ థియేటర్లలో రూ.75 (జీఎస్టీ అదనం) వరకు టికెట్ ధరలు పెంచుకోవచ్చు. పెరిగిన ధరలను బట్టి చూసుకుంటే.. మల్టిప్లెక్స్‌లలో అయితే రూ. 270, సింగిల్ స్క్రీన్స్‌లలో రూ. 240 వరకు టికెట్ ధర ఉండబోతుంది. ఈ పెరిగిన ధరలు సినిమా విడుదలైన రోజు నుంచి 10 రోజుల పాటు అమలులో ఉంటాయి. దాదాపు 3 గంటల రన్‌టైంతో వస్తున్న ఈ చిత్రంపై తెలుగుతో పాటు తమిళంలో భారీ అంచనాలు ఉన్నాయి.

# సౌత్ ఫిల్మ్ ఇండస్ట్రీకి ఎప్పుడూ రుణపడి ఉంటాను : జెనీలియా

మన గళం, బొమ్మరిల్లు, సత్యం, హ్యాపీ, ఢీ, రెడీ, సై చిత్రాలతో తెలుగు ప్రేక్షకుల మనసులు దోచుకున్న భామ జెనీలియా. తన నటనతో ఎన్నో అవార్డులతో పాటు తెలుగులో స్టార్ హీరోయిన్‌గా పేరు సంపాదించుకుంది. అయితే ఈ భామ బాలీవుడ్ నటుడు రితేష్ దేశ్‌ముఖ్‌ని ప్రేమ వివాహం చేసుకున్న అనంతరం చాలారోజులు సినిమాలకు దూరంగా ఉన్న విషయం తెలిసిందే. చాలారోజుల తర్వాత మళ్లీ రీఎంట్రీ ఇస్తుంది. ఆమిర్ ఖాన్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం సితారే జమీన్ పర్. ఈ చిత్రంలో జెనీలియా కథానాయకగా నటిస్తుంది. ఈ చిత్రం జూన్ 20న ప్రేక్షకుల ముందుకు రాబోతుంది. ఇందులో వరుస ప్రమోషన్స్‌లో పాల్గొంటున్నారు జెనీలియా. ఈ క్రమంలోనే ఒక యాంకర్ జెనీలియాని అడుగుతూ.. మీకు సౌత్ ఇండస్ట్రీలో మంచి సినిమాలు చెప్పుకోదగ్గ పాత్రలు అందలేదు కదా అని అడుగుతాడు. దీనికి జెనీలియా స్పందిస్తూ.. యాంకర్ మాటాలను తప్పుబట్టింది. నాకు ఎప్పుడూ అలా జరుగలేదు. నా సౌత్ సినిమాలు చూసుకుంటే.. నాకు ఎప్పుడూ ఉత్తమ పాత్రలు వచ్చాయి. సౌత్ ఇండియన్ ఫిల్మ్ ఇండస్ట్రీలో నేను చేసిన పని నాకు చాలా గుర్తింపును తెచ్చిపెట్టింది. సౌత్ నా కెరీర్ ఎదిగిన స్థలం.. ఇక్కడ నాకు లభించిన పాత్రలను నేను ఎప్పటికీ రుణపడి ఉంటాను అంటూ జెనీలియా చెప్పుకొచ్చింది.



# సమంతకు తొలి సినిమా ఏదో తెలుసా?



మన గళం, 'ఏమాయ చేసావె' రీ రిలీజ్ ప్రమోషన్స్ గురించి వస్తున్న వార్తలపై హీరోయిన్ సమంత స్పందించారు. ఈ సినిమా వచ్చే నెల 18న రీ రిలీజ్ కానునుంది. దీంతో 'చై- సామ్' ప్రమోషన్స్‌లో కలిసి పాల్గొంటారని కొన్ని రోజులుగా వార్తల్లో హాట్ టాపిక్‌గా మారడంతో దీనిపై అందరికి స్పష్టతనిచ్చారు. అవన్నీ రూమర్లే అని కొట్టిపడేశారు. అలాగే తన తొలి సినిమా 'ఏమాయ చేసావె' కాదని సామ్ అందరిని షాక్‌కు గురి చేశారు. ఈ సినిమా కంటే ముందే తమిళ చిత్రం షూటింగ్?లో పాల్గొన్నట్లు చెప్పారు. సామ్ ఫస్ట్ మూవీ ఇదే!: 'మాస్కోవెన్ కావేరి' అనే తమిళ సినిమాతో కెరీర్ మొదలుపెట్టినట్లు తెలిపారు. ఇందులో హీరోగా రాహుల్ రవీంద్రన్ నటించారు. 2007లోనే ఈ సినిమా షూటింగ్ ప్రారంభమైనట్లు చెప్పారు. అయితే తొలి రోజు షూటింగ్ తర్వాత తనకు విరామం ఇచ్చారట. అందుకే ఈ సినిమాకు సంబంధించిన విషయాలు గుర్తులేవని అన్నారు. కాగా, ఈ సినిమా రవి వర్మన్ దర్శకత్వంలో 2010 ఆగస్ట్ 27న విడుదలైంది. ఏమాయ చేసావె రెండోది! కెరీర్ పరంగా 'ఏ మాయ చేసావే' సామ్‌కు రెండో సినిమా అని తెలిపారు. ఎందుకంటే ఈ సినిమా కంటే ముందే 'మాస్కోవెన్ కావేరి' షూటింగ్?లో పాల్గొన్నారు. 'ఏ మాయ చేసావే' కు సంబంధించిన అన్ని విషయాలు నాకు గుర్తున్నాయి. 'జెస్సీ- కార్తిక్'పై చిత్రీకరించిన ఇంటి గేటు సీన్ నా తొలి షాట్. కెరీర్ ఆరంభంలోనే దర్శకుడు గౌతమ్ వాసుదేవ్ మేనన్‌తో కలిసి వర్క్ చేసినందుకు ఎంతో సంతోషంగా అనిపించింది' అని అమె తెలిపారు.

# అప్పుడు ధోనీ- ఇప్పుడు గిల్



మన గళం, భారత్- ఇంగ్లాండ్ టెస్టు సిరీస్ జూన్ 20న ప్రారంభం కానుంది. ఈ సిరీస్‌లో ప్రత్యర్థి ఇంగ్లాండ్‌తో టీమ్‌ఇండియా ఐదు మ్యాచ్‌లు ఆడనుంది. అయితే సీనియర్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ టెస్టు ఫార్మాట్ నుంచి తప్పుకోవడంతో యంగ్ బ్యాటర్ శుభ్‌మన్ గిల్ టీమ్?ఇండియా పగ్గాలు అందుకున్నాడు. దీంతో సీనియర్లు, జూనియర్లతో ఉన్న జట్టును గిల్ ఎలా బ్యాలెన్స్ చేస్తాడని ఆసక్తిగా నెలకొంది. ఈ క్రమంలోనే అప్పట్లో మాజీ కెప్టెన్ మహేంద్రసింగ్ ధోనీకి ఎదురైన పరిస్థితి ఇప్పుడు గిల్ ముంగిట ఉన్నట్లు కనిపిస్తోంది. అదేంటో తెలుసా..? అప్పట్లో ధోనీ కూడా అచ్చం ఇలాంటి పరిస్థితుల్లోనే టీమ్‌ఇండియా సారథ్య బాధ్యతలు స్వీకరించాడు. 2007లో ధోనీ టీమ్‌ఇండియాకు కెప్టెన్ అయ్యాడు. అప్పట్లో జట్టులో ఉన్న కొంతమంది సీనియర్లను కాదని, సెలక్టర్లు ధోనీని భారత జట్టుకు సారథిగా నియమించారు. ఆ తర్వాత మహీ కెప్టెన్సీలో అందనంత ఎత్తుకు ఎదిగాడు. టీమ్‌ఇండియా మూడు ఐసీసీ టైటిళ్లు అందించిన ఏకైక కెప్టెన్?గా నిలిచాడు. ఇప్పుడు గిల్ కూడా కఠిన పరిస్థితుల మధ్యే కెప్టెన్సీ బాధ్యతలు అందుకున్నాడు. ప్రస్తుత జట్టులో కేఎల్ రాహుల్, జస్ప్రీత్ బుమ్రా లాంటి సీనియర్లు ఉన్నప్పటికీ జట్టు భవిష్యత్ అవసరాల దృష్ట్యా గిల్ కెప్టెన్ అయ్యాడు. దీంతో గిల్?పై అనేక అంచనాలు నెలకొన్నాయి. అలా నాడు ధోనీ, నేడు గిల్ దాదాపు ఒకే పరిస్థితుల్లో టీమ్‌ఇండియా కెప్టెన్సీ బాధ్యతలు స్వీకరించారు. చూడాలి మరి కెప్టెన్సీలో గిల్ మార్క్ ఏ మేర ఉంటుందో గిల్ బ్యాటింగ్ చేసే సమయంలో కెప్టెన్సీ భారం తనపై పడకుండా చూసుకుంటాడని ఇంగ్లాండ్ దిగ్గజం జో రూట్ అన్నాడు. 'క్రీజులో ఉన్నప్పుడు గిల్ బ్యాటింగ్‌పై మాత్రమే దృష్టి పెడతాడు. ఆ తర్వాత కెప్టెన్సీ బాధ్యతలు నిర్వహిస్తాడు. బ్యాటర్‌గా రాణిస్తూనే, కెప్టెన్‌గా టీమ్?ను ముందుకు నడిపిస్తాడు. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ నైపుణ్యాలు ఒక్కటైతే శుభ్‌మన్ గిల్' అని గిల్? టాలెంట్?ను రూట్ కొనియాడాడు.

# కెప్టెన్‌గా గిల్‌కు కఠిన సవాల్..

మన గళం, భారత టెస్టు జట్టు సారథిగా తొలి పరీక్షకు సిద్ధమవుతున్నాడు శుభమన్ గిల్ . ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్ కు కెప్టెన్సీ వహించిన అనుభవం.. కోచ్ గౌతం గంభీర్ సహకారంతో మొదటి సిరీస్‌లోనే తన ముద్ర వేయాలనే కసితో ఉన్నాడీ యంగ్ లీడర్. జూన్ 20న లీడ్స్‌లోని హెడింగ్లే స్టేడియంలో ఇంగ్లండ్‌తో తొలి టెస్టు జరగనున్న నేపథ్యంలో మాజీ కోచ్ రవిశాస్త్రి ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. ఇంగ్లండ్ పరిస్థితులను ఆకలింపు చేసుకోవడం.. జట్టును సమర్థంగా నడిపించడం గిల్‌కు పెద్ద సవాల్. అయితే.. అతడు ఓపిక ఉంటేనే అనుకున్న ఫలితాలు సాధించగలడు అని శాస్త్రి తెలిపాడు. ఇంగ్లండ్ పర్యటనలో కెప్టెన్‌గా రాణించడం గిల్‌కు నిజంగానే పెద్ద పరీక్ష. సీనియర్ల గైర్హాజరీలో ఉన్న వనరులతో జట్టును విజయ పథాన నడపడం గిల్ ముందున్న కఠిన సవాల్. అయితే.. సారథిగా ఇంగ్లండ్ పర్యటన, అక్కడి వాతావరణం గిల్‌కు కొత్త అనుభవం కానుంది. కాబట్టి అతడు ఓపికగా ఉంటే ఫలితాలు రాబట్టగలడు. ఐపీఎల్‌లో గుజరాత్ టైటాన్స్‌కు నాయకత్వం వహించిన గిల్.. మైదానంలో తన వ్యూహాలతో మెప్పించాడు. ప్రశాంతంగా ఉంటూ భావి సారథిగా ఉండాల్సిన లక్షణాలు తనలో ఉన్నాయని చాటాడు.

# భారత్- ఇంగ్లాండ్ టెస్టు సిరీస్- టీమ్‌ఇండియాలోకి కొత్త ప్లేయర్

మన గళం, టీమ్‌ఇండియా యంగ్ పేసర్ హర్షిత్ రాణాకు గోల్డెన్ ఛాన్స్ దక్కింది. అతడు ఇంగ్లాండ్ టెస్టు సిరీస్‌లో తొలి మ్యాచ్‌కు ఎంపికయ్యాడు. భారత్ జట్టులో అతడిని చేర్చుతున్నట్లు బీసీసీఐ తాజాగా వెల్లడించింది. ఈ మేరకు ఓ పోస్ట్ సోషల్ మీడియాలో షేర్ చేసింది. 'ఇంగ్లాండ్‌తో తొలి టెస్టు కోసం హర్షిత్ రానా టీమ్‌ఇండియాతో చేరనున్నాడు' అని ట్వీట్ చేసింది. అయితే ఇటీవల ఇండియా ఏ జట్టుకు ఎంపికైన హర్షిత్ ప్రస్తుతం ఇంగ్లాండ్‌లోనే ఉన్నాడు. అక్కడ ఇండియా ఏ తరఫున ఆడిన రాణాను బీసీసీఐ తిరిగి భారత్?కు పంపలేదు. అలాగే వర్క్ లోడ్ కారణంగా బుమ్రా ఆడని మ్యాచ్‌ల్లో హర్షిత్ బరిలో దిగే ఛాన్స్ ఉంది. కాగా, హర్షిత్ గతేడాది ఆస్ట్రేలియా సిరీస్‌లో టెస్టు అరంగేట్రం చేశాడు. కానీ ఆ సిరీస్‌లో పెద్దగా ప్రభావం చూపలేదు. 2 మ్యాచ్‌ల్లో నాలుగే వికెట్లు పడగొట్టాడు.

తొలి టెస్టుకు భారత జట్టు : శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రిషబ్ పంత్ (వైస్ కెప్టెన్), యశస్వీ జైస్వాల్, కేఎల్ రాహుల్, సాయి సుదర్శన్, అభిమన్యు ఈశ్వరన్, కరుణ్ నాయర్, నితీష్ రెడ్డి, రవీంద్ర జడేజా, ధ్రువ్ జురెల్, వాషింగ్టన్ సుందర్, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, ఆకాష్ దీప్, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, హర్షిత్ రాణా

భారత్‌తో తొలి టెస్టుకు ఇంగ్లాండ్ జట్టు : షోయబ్ బషీర్, జాకబ్ బెథెల్, హ్యారీ బ్రూక్, బ్రైడన్ కార్సే, సామ్ కుక్, జాక్ క్రాలే, బెన్ డకెట్, జామీ ఓవర్టన్, ఆలీ పోప్, జో రూట్, జామీ స్మిత్ (వికెట్), బెన్ స్టోక్స్ (కెప్టెన్), జోష్ టోక్స్, క్రిస్

టెస్టు సిరీస్ ఫుల్ షెడ్యూల్

మొదటి టెస్ట్ – జూన్? 20, వేదిక హెడింగ్లీ, లీడ్స్

రెండో టెస్ట్ – జూలై 2-6, వేదిక ఎడ్జ్?బస్టన్, బర్మింగ్?హామ్?

మూడో టెస్ట్ – జూలై 10-14, వేదిక లార్డ్స్, లండన్?

నాలుగో టెస్ట్ – జూలై 23-27, వేదిక ఎమిరేట్స్ ఓల్డ్ ట్రాఫోర్డ్, మాంచెస్టర్?

ఐదో టెస్ట్ – జూలై 31- ఆగస్ట్ 4 వేదిక కెన్నింగ్టన్? ఓవల్?,లండన్?



# మహిళల టీ20 ప్రపంచకప్ 2026 షెడ్యూల్ విడుదల

మన గళం, అమ్మాయిల పొట్టి పోరుకు ముహూర్తం క్రికెట్ అభిమానులకు వరుస ఏడాదుల్లో మెగా టోర్నీల మజాను అందించడానికి ఐసీసీ సిద్ధమైంది. ఈ ఏడాది భారత్, శ్రీలంక సంయుక్తంగా నిర్వహించతలపెట్టిన మహిళల వన్డే ప్రపంచకప్‌నకు ఇటీవలే షెడ్యూల్ ప్రకటించిన ఐసీసీ.. తాజాగా వచ్చే ఏడాది ఇంగ్లండ్ ఆతిథ్యమివ్వబోతున్న మహిళల టీ20 వరల్డ్ కప్ షెడ్యూల్‌నూ విడుదల చేసింది. క్రికెట్ అభిమానులకు వరుస ఏడాదుల్లో మెగా టోర్నీల మజాను అందించడానికి ఐసీసీ సిద్ధమైంది. ఈ ఏడాది భారత్, శ్రీలంక సంయుక్తంగా నిర్వహించతలపెట్టిన మహిళల వన్డే ప్రపంచకప్‌నకు ఇటీవలే షెడ్యూల్ ప్రకటించిన ఐసీసీ.. తాజాగా వచ్చే ఏడాది ఇంగ్లండ్ ఆతిథ్యమివ్వబోతున్న మహిళల టీ20 వరల్డ్ కప్ షెడ్యూల్‌నూ విడుదల చేసింది. జూన్ 12 నుంచి మొదలుకాబోయే ఈ మెగా టోర్నీ జులై 5న క్రికెట్ పుట్టినిల్లు లార్డ్స్ వేదికగా జరుగబోయే ఫైనల్‌తో ముగుస్తుంది. ఏడు వేదికల్లో 12 జట్లు తలపడనున్న ఈ ధనాధన్ పోరులో.. జూన్ 30న తొలి, జులై 2న రెండో సెమీస్ జరుగనుంది. ఇంగ్లండ్‌లోని ఎడ్జ్‌బాస్టన్, హాంప్‌షైర్ బౌల్, హెడింగ్లీ, ఓల్డ్ ట్రాఫర్డ్, ది ఓవల్, బ్రిస్టల్ కౌంటీ గ్రౌండ్స్, లార్డ్స్‌లో మ్యాచ్‌లు జరుగనున్నాయి. జూన్ 12న ఆతిథ్య ఇంగ్లండ్.. ఎడ్జ్‌బాస్టన్‌లో శ్రీలంకతో జరుగబోయే మ్యాచ్‌తో టోర్నీ మొదలవనుంది. భారత జట్టు దాయాది పాకిస్థాన్‌తో జూన్ 14న ఎడ్జ్‌బాస్టన్ వేదికగా జరిగే మ్యాచ్‌తో టైటిల్ వేటను ఆరంభించనుంది. భారత్, ఆస్ట్రేలియా మధ్య జూన్ 28న లార్డ్స్‌లో జరిగే మ్యాచ్‌తో లీగ్ దశకు తెరపడనుంది.

రెండు గ్రూపులు :

12 జట్లు పాల్గొననున్న ఈ టోర్నీలో జట్లను రెండు గ్రూపులుగా విభజించారు. గ్రూప్-1లో ఆరుసార్లు విజేత ఆస్ట్రేలియా, నిరుటి ఎడిషన్ రన్నరన్ దక్షిణాఫ్రికా, భారత్, పాకిస్థాన్‌తో పాటు రెండు క్వాలిఫయింగ్ టీమ్స్ (ఇంకా ఖరారు కాలేదు) ఉండగా.. గ్రూప్-2లో డిఫెండింగ్ చాంపియన్స్ న్యూజిలాండ్, వెస్టిండీస్, శ్రీలంక, ఇంగ్లండ్, రెండు క్వాలిఫయింగ్ టీమ్స్ ఉన్నాయి. లీగ్ దశ ముగిసేసరికి గ్రూప్‌లో టాప్-2లో ఉన్న నాలుగు జట్లు సెమీస్‌కు అర్హత సాధిస్తాయి.



Editor, Printed, Published and Owned by S. T. KHALEEL BASHA. H.NO. 46-156-E2, BUDHAVAR PETA, KURNOOL DIST. A.P. - 518004.
PRINTED AT G.K PUBLICATIONS, BANDIMETTA STREET, KURNOOL DIST. AP- 518004, RNI : APTEL/ 2017/74310